పర్యాటకులను ఆకర్షించేలా సూర్యలంక బీచ్

– జిల్లా కలెక్టర్ వెంకటమురళి

విశాలాంధ్ర – బాపట్ల : సూర్యలంక బీచ్‌ని పరిశుభ్రంగా ఉంచి పర్యాటకులను ఆకర్షించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సూర్యలంక బీచ్ క్లీనింగ్ కార్యక్రమం బుధవారం జరిగింది. పర్యావరణం పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ తెలిపారు. సముద్ర తీరంలో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా అధికారులు పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, నెహ్రూ యువ కేంద్రం యువత తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర బాపట్ల జిల్లా

సైబర్ నేరాలపై అప్రమత్తం : సీఐ సురేష్

విశాలాంధ్ర – నిజాంపట్నం : ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని రేపల్లె రూరల్ సీఐ ఆర్.సురేష్ అన్నారు.బుధవారం మండలంలోని చింకపాలెంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక గ్రామ ప్రజలకు డ్రగ్స్ నిర్మూలన, డ్రంక్ అండ్ డ్రైవ్, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్, మల్టీ లెవెల్ మార్కెటింగ్ పేరుతో రోజురోజుకు సైబర్ మోసాలు పెరిగిపోతున్నాయన్నారు. సైబర్ మోసగాళ్ళువిద్యార్థులు, రిటైర్డ్ ఉద్యో గులు, మధ్యతరగతి ప్రజలను టార్గెట్ చేస్తూ ఆకట్టుకునే ప్రకటనలతో నమ్మిస్తూ మోసం చేస్తున్నారన్నారు. ప్రజలు అత్యాశకు పోయి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకోవద్దని సూచించారు.యువత డ్రగ్స్‌కు బానిస కావద్దని, డ్రగ్స్ సేవించిన, అమ్మిన వారిపై కఠిన చర్యలు ఉంటాయన్నారు. వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలన్నీ తమ వెంట ఉంచుకోవాలని అలాగే తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని చెప్పారు.మద్యం తాగి వాహనాలు నడపద్దన్నారు. కార్యక్రమంలో నిజాంపట్నం ఎస్సై కెకె తిరుపతిరావు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేతన్నలు మరో స్వాతంత్ర ఉద్యమానికి సిద్ధం కావాలి

– చేనేత సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బాలాజీ పిలుపు

విశాలాంధ్ర – రేపల్లె : స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో చేనేత పరిశ్రమ రక్షణ కోసం కార్మికులు సంఘటిత పోరాటాలకు సిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం (ఏఐటీయుసీ) రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం (సీఐటీయు) జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రమైన భట్టిప్రోలు రథం సెంటర్లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద చేనేత కార్మికులు ప్లే కార్డులు చేత బూని నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బాలాజీ, సత్యనారాయణలు మాట్లాడుతూ ఆనాడు మహాత్మా గాంధీ స్వాతంత్ర్య పోరాటంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించండి స్వదేశీ వస్త్రాలను ధరించండి మహాత్మా గాంధీ ఇచ్చిన పిలుపుకు దేశవ్యాప్తంగా కోట్లాదిమంది చేనేత కార్మికులు రోడ్లపైకి వచ్చి మహెూత్సవమైన పోరాటాన్ని నిర్వహించిన ఘనత నేతన్నదని అలాంటి నేతన్న పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాల కారణంగా చేనేత పరిశ్రమ సంక్షోభంలో కూరుకు పోతుందని దీంతో ఉపాధి కరువై అప్పుడు ఊర్లో ఊరుకు పోతున్న నేతన్న ఆకలి చావులకు ఆత్మహత్యలకు బలవుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు .కేంద్రంలో నరేంద్ర మోడీ అధికారంలో పుట్టిన తరువాత జీఎస్టీ పేరుతో చేనేతపై వివిధ రూపాల్లో 46 శాతం పన్ను విధించి చేనేతను మరింత సంక్షోభానికి గురి చేశారని బాలాజీ, సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు.తక్షణమే చేనేతపై జీఎస్టీని రద్దు చేయాలని,11 రకాల చేనేత వస్త్రాల రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని, చేనేతకు శాశ్వత రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్య క్రమంలో చేనేత నాయ కులు దీపాల సత్య నారాయణ, కే. వీర మోహన్ రావు, కార్మికులు పార్థ సారథి, అడిగోపుల ప్రసాదు, జె.నాగ భూషణం, ఆకురాతి శ్రీనివాసరావు తదిత రులు పాల్గొన్నారు. తొలుత మహాత్మా గాంధీ విగ్రహా నికి నాగమల్లేశ్వర రావు, వీర మోహన్ రావులు చిలపల దండలు వేసి జోహార్లు అర్పించారు.

మహాత్ముని జీవితం ఆదర్శం : కలెక్టర్

విశాలాంధ్ర – బాపట్ల : అహింసా వాదంతో భారత జాతికి స్వాతంత్రం తెచ్చి పెట్టిన యుగపురుషుడిగా మహాత్మా గాంధీ చరిత్రలో నిలిచారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.స్థానిక కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో 154వ గాంధీ జయంతి కార్యక్రమం జరిగింది.స్థానికంగా ఏర్పాటు చేసిన గాంధీజీ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పుష్పమాలలతో ఘనంగా నివాళు లర్పించారు. నివాళులు అర్పించిన వారిలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి సీహెచ్ సత్తిబాబు, బాపట్ల ఆర్డీఓ పి.గ్లోరియా తదితరులు ఉన్నారు.అనంతరం ప్రజలనుద్దేశించి మీడియాతోను ఆయన మాట్లాడారు.జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయులు గాంధీజీ అని కలెక్టర్ తెలిపారు. కుల,వర్ణ బేధాలు లేని గొప్ప వ్యక్తిగా ఎదుగుతూనే, స్వాతంత్ర ఉద్యమానికి కోట్లాది మందిని కదిలించే శక్తిగా మారారని వర్ణించారు.ప్రజలను చైతన్యవంతులనుగా చేసి స్వాతంత్ర ఉద్యమానికి నడుం బిగించార న్నారు. ఆయన ఆశయా లను పునికి పుచ్చుకున్న భారత ప్రధాని నరేంద్ర మోదీ స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని దేశ వ్యాప్తంగా ప్రారంభించార న్నారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు రాష్ట్రం లోనూ వివిధ కార్యక్ర మాలను చేపట్టారన్నారు.అనారోగ్య పరిస్థితులను వ్యాపింప చేసే వాతావరణంలోనూ పరిశుద్ధ కార్మికులు ధైర్యంగా పనిచేస్తున్నారని వివరిం చారు.అహింసా వాదంతో గొప్ప ఉద్యమాలు నడిపిన గాంధీజీ ప్రజలందరికీ స్ఫూర్తిగా నిలి చారని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు.పరిశుభ్రమైన సమాజ నిర్మాణం కొరకు ఆయన చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను చైతన్య పరుస్తున్నాయన్నారు. ప్రభుత్వ యంత్రాంగం ఆయ నను స్ఫూర్తిగా తీసుకుని చిత్తశుద్ధితో పనిచేయా లన్నారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల సంస్థ డిఎం చంద్రశేఖర్, కలెక్టరేట్ ఏవో జివి సుబ్బారెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు గుంతలు పూడ్చివేత

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరు నుండి చెరుకూరు వెళ్ళు రహదారి అధ్వాన్నంగా ఉన్నది. ఆయా గ్రామాల ప్రజలు రోడ్లు,భవనముల శాఖ అధికారుల దృష్టికి తీసికెళ్ళి రోడ్డు గుంతలు వలన ప్రయాణం నరకంగా ఉన్నదని, సమస్య పరిష్కరించాలని కోరారు. అధికారులు స్పందించక పోవటంతో కొమర్నేని వారిపాలెం గ్రామస్థులు స్వచ్ఛందంగా నిధులు సమకూర్చుకొని రహ దారిలో ఉన్న గుంతలు పూడ్చే పనులను బుధవారం నుండి ప్రారం భించారు. గ్రామస్థుల సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతా మని సర్పంచ్ మున్నంగి వెంకటసుబ్బయ్య తెలిపారు. అంగన్‌వాడీలు, ఆరోగ్య కార్యకర్తలు, గ్రామస్థులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

9 వరకు మద్యం దుకాణాలకు దరఖాస్తు స్వీకరణ

– రేపల్లె ప్రొహిబిషన్‌అండ్ ఎక్సైజ్ సీఐ దివాకర్

విశాలాంధ్ర – రేపల్లె : ఈ నెల 9వ తేదీ వరకు మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోవచ్చని రేపల్లె ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సీఐ ఆర్.దివాకర్ తెలిపారు. దరఖాస్తుదారులు ఆన్‌లైన్,ఆఫ్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చ న్నారు. ఈనెల తొమ్మిదో తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు.ఈనెల 11వ తేదీన కలెక్టర్ సమక్షంలో లాటరీ ద్వారా షాపులు నిర్ణయిస్తామన్నారు. రేపల్లె మున్సిపాలిటీలో 3 షాపులు,చెరుకుపల్లి మండలంలో 5 షాపులు, నగరం మండలంలో 3 షాపులు,నిజాంపట్నం మండలంలో 4 షాపులకు దరఖాస్తు చేసుకోవాలని సీఐ దివాకర్ విజ్ఞప్తి చేశారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తులు వితరణ

విశాలాంధ్ర-అద్దంకి : రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్య ంలో బుధవారం మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణ ంలోని మీరా బంకు వద్ద గల మహాత్ముని విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ముగ్గురు పేద పారిశుధ్య కార్మికులకు రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య నూతన దుస్తులను వితరణ చేశారు. ఈసందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహం అనే సిద్ధాంతాలతో రక్తపాతం జరగకుండా దేశానికి స్వాతంత్రం సిద్ధింపచేశారన్నారు.గాంధీ పరిశుభ్ర తకు పెద్దపీట వేశారని ఆయన స్ఫూర్తితోనే భారత ప్రభుత్వం స్వచ్ఛభారత్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.

పరిసరాల శుభ్రత మన బాధ్యత

– టీడీపీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్

విశాలాంధ్ర – రేపల్లె : పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరుడు శివ ప్రసాద్ అన్నారు.పురపాలక సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమం ముగింపు సందర్భంగా స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద కూరగాయల మార్కెట్ వద్ద ఉన్న వాటర్ ట్యాంక్‌ను బ్లీచింగ్ సున్నంతో కార్మికులు పరిశుభ్రం చేశారు. పాఠశాలలు, సచివాల యాల వద్ద స్వచ్ఛత సేవా కార్యక్రమాన్ని అనగాని శివప్రసాద్ చేపట్టారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే అంటూ వ్యాధులు దూరంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. చెత్తా చెదారం, ప్లాస్టిక్ కవర్లు,వ్యర్థ పదార్థాలు, పరిసరాలలో పడవ వేయకుండా డస్ట్ బిన్నులలో వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు, సచివాలయ ఉద్యోగులు పవన్ కుమార్, ఎన్.సురేంద్ర కుమార్, టీడీపీ నాయకులు, సచివాలయ, పారిశుధ్య కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పర్చూరు: మహాత్మా గాంధీ జయంతి వేడుకలు స్థానిక అమ్మవారి దేవస్థానం వద్ద ఉన్న గాంధీ విగ్రహం వద్ద బుధవారం జరిగాయి. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు మామిడిపాక హరిప్రసాద్ చిన్నా రులకు నోట్ పుస్తకాలను, స్వీట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో యద్దనపూడి హరిప్రసాద్, షేక్ గౌస్‌బాషా, విద్యార్థులు ఉన్నారు.

పారిశుధ్య కార్మికులకు సన్మానం

విశాలాంధ్ర-అద్దంకి : జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతిని పురస్కరించుకొని అద్దంకి మున్సిపాలిటీలో పారిశుధ్య నిర్వహణలో ఉత్తమ సేవలందించిన ఆరుగురు పారిశుధ్య కార్మికులను బుధవారం మున్సిపల్ కార్యాలయం వద్ద కౌన్సిలర్‌లు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కమీషనర్ రవీంద్ర,మున్సిపల్ వైస్‌చైర్మన్ దేసు పద్మేష్, మున్సిపల్ కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

మున్సిపాలిటీకి " రాహుకాలం "

- బాపట్ల పురపాలక సంఘంలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి పెత్తనం
- నేను చెప్పిందే వేదం, నా మాటే శాసనం అంటూ బిల్డప్
- విధులు విడచి కాంట్రాక్టర్ అవతారం ఎత్తిన వైనం
- డీఈతో చీకటి ఒప్పందాలు
- నేను చెప్పింది వినకపోతే నీ గత బాగోతం బయటపెడతానని బెదిరింపులు
- తక్కువ పనికి ఎక్కువ మొత్తంలో బిల్లులు పెట్టాలని ఒత్తిడి
- అధినాయకుని పేరు చెప్పి అడ్డగోలుగా దబాయింపు
- అధినాయకుడు దృష్టి సారించకుంటే ఐదేళ్లు రాహుకాలమే

విశాలాంధ్ర బ్యూరో – బాపట్ల : బాపట్ల పురపాలక సంఘంలో రాహుకాలం రాజ్యమేలుతుంది. మున్సిపాలిటీలో నేను చెప్పిందే వేదం నా మాటే శాసనం అంటూ అడ్డగోలుగా వ్యవహరిస్తున్న పరిస్థితి నెలకొంది. మున్సిపల్ కార్యాల యంలో నా అనుమతి ఉంటేనే ఎవరినైనా కలవాలి లేకుంటే గంటల తరబడి నిరీక్షించాలని అంటూ ఓ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి అజమాయిషి చేయటం పట్టణంలో తీవ్ర చర్చనీయాంశమైంది.

◆ పురపాలక సంఘంలో కొన్నిఏళ్ల క్రితం కొంతమంది అభ్యర్థన మేరకు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిగా ఓ కుర్రాడు విధుల్లో చేరాడు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత తెలుగుదేశం పార్టీ స్థానిక అధినాయకుని పేరుతో పురపాలక సంఘం బాస్ దగ్గర చేరి పెత్తనం చెలాయించటం ప్రారంభిం చాడు. అతనికి కేటాయించిన విధులు పూర్తిగా వదిలిపెట్టి మున్సిపాలిటీలో పెత్తనం చెలాయించటం ప్రారంభించాడు. మరో వైపు కాంట్రాక్టర్ అవతారం ఎత్తి అడ్డగోలుగా ప్రతి పని నేను చేస్తాం అంటూ మున్సిపాలిటీని లూటీ చేస్తున్నట్లు పరిస్థితి ఏర్పడిందని రోజు రోజుకు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పట్టణంలో పారిశుధ్య పనుల్లో కొంతమందిని పెట్టాను అని ఎక్కువ మొత్తంలో కూలీలను చూపి అడ్డగోలుగా పనులు చేయిస్తూ డబ్బులు డబ్బులు దండుకుంటున్నాడని ప్రజలు విమర్శిస్తున్నారు.

◆ మున్సిపాలిటీలో ఏమీ చేయాలని పట్టణంలో ఏ పని చేయాలని అన్నీ నాకే తెలవాలి కార్యాలయంలో నాకు తెలీయ కుండా ఎవరు కూడా ఏ అధికారిని సంప్రదించకూ డదు అనే పంథాను కొనసాగిస్తున్నాడు.నాకు తెలియకుండా ఏ పని చేసిన నా మాట వినకపోయిన అధినాయకుడికి ఫిర్యాదు చేస్తానని మున్సిపాలిటీలో ఉండాలనుకోవడం లేదా అని బెదిరిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

◆ పురపాలక సంఘంలో రాహుకాలం చేసిన పనికి అధిక మొత్తంలో బిల్లులు పెట్టకపోతే పురపాలక సంఘ డిఈ ని బెదిరిస్తున్నట్లు కార్యాలయంలో వినపడుతున్నాయి. దీఈని సైతం నేను చెప్పినట్టు బిల్లు పెట్టకపోతే నేను అడిగినంత బిల్లు రాయ కుంటే మీ గత భాగో తం అంతా బయటపెట్టి ఎంత మొత్తంలో తీసుకుందో లెక్కతో సహా బహిరంగం చేస్తానని డీఈని సైతం హెచ్చరిస్తున్నట్లు మున్సిపల్ కార్యాలయంలో వినికిడి.

◆ గత కొంతకాలంగా బాపట్ల పురపాలక సంఘంలో ఇతగాడు అడ్డగోలుగా పెత్తనం చెలయిస్తున్నా ఏ ఒక్కరు సైతం నోరు మెదపడం లేదు. నియోజకవర్గ అధినాయకుని అండదండలు పుష్కలంగా ఉన్నా యని తనంతట తానే ప్రచారం చేసుకోవడం ఇతగాడు చేసే పెత్తనానికి పెట్టిన పెట్టుబడి. దీంతో కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు సిబ్బంది సైతం ఏ ఒక్కరు కూడా ఎవరికి చెప్పుకోవాలో తెలియక తర్జనభర్జన పడుతున్నారు. కార్యాలయంలో ఏ ఒక్కరిని పలకరించిన రాహు కాలం మమ్మలను ఎప్పుడు వీడుతుందా అని తలలు పట్టుకుంటున్నారు.

◆ స్థానిక ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మకి తెలియకుండానే ఇంత జరుగుతుందా అనే ప్రశ్న ప్రజల నుంచి ఉత్పన్నమ వుతుంది. వేగేశన నరేంద్రవర్మ ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి బాపట్ల నియోజకవర్గంలో అవినీతి లేకుండా పారదర్శకంగా పాలన అందిస్తానని బహిరంగంగా మీడియా సాక్షిగా తెలుపుతున్నారు. కానీ పట్టణ కేంద్రంలో ఉన్న మున్సిపల్ కార్యాలయంలో ఇత గాడి బాగోతంపై దృష్టి సారించుకుంటే ఐదేళ్లు ఎమ్మెల్యేకి రాహు కాలం గండం తప్పేటట్టు లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

సైనికుల్లా పనిచేస్తున్న బాపట్ల పారిశుద్ధ్య కార్మికులు

– జిల్లా కలెక్టర్ వెంకట మురళి

విశాలాంధ్ర – బాపట్ల : బాపట్లను పరిశుభ్రంగా ఉంచడానికి పారిశు ద్ధ్య కార్మికులు సైనికుల్లా పనిచేస్తు న్నారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ప్రశంసించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బాపట్ల మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు,పిపిఈ కిట్లు పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది.ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ వెంకట మురళి,బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ పాల్గొని కార్మికులకు కిట్లు పంపిణీ చేశారు.అనంతరం కార్మికులను పుష్పమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించారు.ముందుగా మున్సిపల్ కార్యాలయంలోని జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మన సమాజాన్ని మనమే కాపాడుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ చెప్పారు.ప్రజల అలవాట్లు మారాలి, ప్రజల్లో మార్పు రావాలన్నారు. కాల్వలలో చెత్త వేయరాదని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించుకోవాలని ప్రజలకు ఆయన సూచించారు.బాపట్ల పట్టణాన్ని అద్దంలా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఇటీవల వరద విపత్తులో చిక్కుకున్న కొల్లూరు,భట్టిప్రోలు,రేపల్లె ప్రాంతాలలోని గ్రామాలకు పరిశు ద్ధ కార్మికులు అందించిన సేవలు మరువలేనివన్నారు.పౌర హక్కుల కొరకు పోరాటాలు నడుపుతూనే భావి తరాలకు దిశా నిర్దేశం చేశారన్నారు.వర్ణ వివక్షతపై ఉద్యమిస్తూనే జాతిని ఏకతాటి పైకి తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కుతుంద న్నారు. సత్యం, అహింసవాదంతో తన ఆశయాలను నెరవేర్చడంలో కృతార్థులయ్యా రన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీలో ప్రత్యేక కార్యక్ర మాలు నిర్వహిస్తుండగా,ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మచిలీ పట్నంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని జరుపుతున్నారని వివరించారు.వరద విపత్తు సమయంలో 90 మంది పారిశుద్ధ్య కార్మికులు విజయవాడకు వెళ్లి అందించిన సేవలు అమూల్యమైనవన్నారు.వారికి రూ.5 వేలు చొప్పున నగదు బహుమతి ఇస్తున్నట్లు బాపట్ల ఎమ్మెల్యే ప్రకటించడం అభినందనీయమన్నారు.శాంతియుత ఉద్యమాలతో స్వాతంత్రం తెచ్చిపెట్టిన యోధుడుగా గాంధీజీ చరిత్రలో నిలిచిపోయారని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. విజయవాడ వరద విపత్తు సమయంలో సేవలందించిన ప్రతి ఒక్కరికి రూ.ఐదు వేల చొప్పున 90 మంది కార్మికులకు నగదు బహుమతిని ఆయన ప్రకటించారు. పది రోజుల్లో వారికి అందజేస్తామని హామీ ఇచ్చారు.విధి నిర్వహణలో చెయ్యి విరిగిన ఒక కార్మికుడికి మున్సిపాలిటీ నుంచి రూ.10,000లు ఆర్థిక సహాయం అందించగా నా వంతు రూ.20,000 నగదు అందిస్తామని హామీ ఇచ్చారు.చెత్త రహిత బాపట్లగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ నిర్మల్ కుమార్ తెలిపారు.వరద విపత్తులో కార్మికుకు అందించిన సేవలు మరువలేనివని వివరిం చారు. రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా 90 మంది కార్మికులకు దుప్పట్లు, దోమతెరలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.పట్టణాలలో ప్లాస్టిక్ వాడకాన్ని ప్రజలు పూర్తిగా తగ్గించాలని ఆయన కోరారు.కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి, బాపట్ల మున్సిపల్ ప్రత్యేక అధికారి సిహెచ్ సత్తిబాబు,ఆర్డీవో పి.గ్లోరియా, రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ నారాయణ బట్టు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

విశాలాంధ్ర – యద్దనపూడి : అక్రమ మద్యమును స్వాధీనం చేసుకున్న సంఘటన యద్దనపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగినది.రత్నకుమారి తెలిపిన వివరాల ప్రకారం విధి నిర్వహణలో భాగంగా ఎస్సై వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో నరసరావుపేట మండలం పోతూరు గ్రామానికి చెందిన పల్లపు గిరిధర్ మణికంఠ అక్రమంగా మద్యం తరలిస్తుండగా పట్టుకొని అతని వద్ద గల 14 క్వార్టర్ బాటిల్స్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.తదుపరి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తైక్వాండో పోటీలలో కింగ్స్‌వే అకాడమీ బాలుర ప్రతిభ

విశాలాంధ్ర – రేపల్లె : పట్టణంలోని కింగ్స్ వే అకాడమీ బాలురు తైక్వాండో పోటీలలో తమ ప్రతిభను సాధించి ఒక సిల్వర్ మెడల్,నాలుగు బ్రాంజ్ మెడల్స్,మొత్తం ఐదు మెడల్స్ సాధించారని కింగ్స్ వే అకాడమీ డైరెక్టర్ కె.జగన్మోహన్ రావు తెలిపారు.ఈ పోటీలలో వివేకానంద విద్యా విహార్ స్కూలుకు చెందిన ప్రణవ్,సాయి రాఘవ సిల్వర్ మెడల్, భాష్యం స్కూలుకు చెందిన జి.సోహన్, బ్రాంజ్ మెడల్, నారాయణ స్కూల్‌కి చెందిన చరణ్ గౌడ్ బ్రాంజ్ మెడల్, నారాయణ స్కూల్‌కు చెందిన నిఖిలేష్ వర్మ బ్రాంజ్ మెడల్,శిరిడి సాయి హై స్కూల్‌కి చెందిన రోషన్ కుమార్ బ్రాంజ్ మెడల్ సాధించారని జగన్ మోహన్‌రావు తెలిపారు.ఈ సందర్భంగా మెడల్స్ సాధించిన విద్యార్థులను కోచ్ రవీంద్రను,డైరెక్టర్ కె.జగన్ మోహన్ రావు నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర రెవెన్యూ స్టాంప్స్ రిజిస్ట్రేషన్లు మంత్రి అనగాని సత్యప్రసాద్,బాపట్ల పార్లమెంట్ సభ్యులు కృష్ణ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ కట్ట మంగ,పుర ప్రముఖులు అకాడమీ డైరెక్టర్ కోకిల గద్ద జగన్మోహన్రావును అభినందించారు.

స్వచ్ఛత హి సేవా గ్రీన్ అంబాసిడర్‌లను సన్మానించిన ఎంపీటీసీ తాండ్ర

విశాలాంధ్ర – కర్లపాలెం : మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా వారిని ఆదర్శంగా తీసుకుని స్వచ్ఛత హి సేవా గ్రీన్ అంబాసిడర్‌లను సన్మా నించ దంతో వారిలో భాద్యతలను పెంచుతుందని ఎంపీటీసీ సభ్యులు తాండ్ర సాంబ శివరావు పేర్కొన్నారు. మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని నల్లమోతు వారిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఉప సర్పంచ్ ఆశా అశోక్ చక్రవర్తి, తాండ్ర సాంబశివరావు పాల్గొని మహాత్మ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జాతి పిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా గ్రీన్ అంబాసిడర్‌లను సన్మాని ంచు కోవటం సంతోషదాయకం అన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని గ్రామంలో ప్రతి ఒక్కరూ నిర్వహించి గ్రామాభివృద్ధికి దేశాభివృద్ధికి సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పార్టీ సీనియర్ మాదా శ్రీనివాసరావు,గరిగంటి శ్రీనివాస రావు, టీడీపీ ఇన్‌చార్జ్ మునిపల్లె చిన్న, గ్రామస్తులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మహాత్మా చేసిన త్యాగాలు మరువలేనివి

విశాలాంధ్ర-అద్దంకి : దేశ స్వాతంత్రం కోసం మహాత్మాగాంధీ చేసిన త్యాగాలు మరువలేనివని మున్సిపల్ కమీషనర్ రవీంద్ర అన్నారు.జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలను బుధ వారం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భముగా పలువురు మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహాత్ముని బాటలో అహింసే పరమావధిగా నడుచుకోవాలన్నారు.

ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

విశాలాంధ్ర – చీరాల : మహాత్ముని స్ఫూర్తితో నియోజకవర్గంలో అహింస పద్ధతిలో శాంతి యుతంగా పరిపాలన సాగిస్తామని టీడీపి నియోజకవర్గ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్ర నాథ్ అన్నారు.స్థానిక గొల్లపాలెంలోని మహాత్మ గాంధీ విగ్రహానికి మద్దులూరి మహేంద్రనాథ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మహేంద్ర నాథ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ భారత దేశ స్వాతంత్రం కోసం అహింస,సత్యం ఆయు ధాలుగా చేసుకుని విజయం సాధించారని,రాష్ట్రంలో గాంధీ మహా త్ముడు అడుగుజాడల్లో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు,తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు తెలుగుదేశం, జనసేన, బీజేపి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నమూనా పరీక్షలతో ఎంతో ప్రయోజనం

విశాలాంధ్ర – చీరాల : నమూనా పరీక్షల ద్వారా తమ అభ్యసనాన్ని ఉద్యోగార్థులు మరింత మెరుగుపరుచు కొనవచ్చునని చీరాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరవ రమేష్ బాబు అన్నారు.చీరాలలో గాంధీ జయంతి సందర్భంగా నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో తేలప్రోలు వీరయ్య,వెంకాయమ్మ ఆర్య వైశ్య కల్యాణ మండపంలో ఉచిత టెట్ నమూనా పరీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా గౌరవ రమేష్ మాట్లాడుతూ దేశం కోసం పోరాడిన మహనీ యులను స్ఫూర్తిగా తీసుకొని ఉపాధ్యాయ వృత్తిలో మరింతగా రాణించాలన్నారు.సైకాలజిస్ట్ మాల్యాద్రిరెడ్డి పర్యవేక్షణలో,కనిగిరి టీచర్స్ అకాడమి సహకారంతో ఉచిత టెట్ నమూనా నిర్వహిస్తున్నామని ఉద్యోగ ఆశావహులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం నమూనా పరీక్ష పత్రాలను ఆవిష్కరించి పరీక్షలు నిర్వహించగా ఉద్యోగార్థులు పరీక్ష రాశారు.ప్రథమ ద్వితీయ స్థానాల్లో నిలిచిన విజేతలకు స్టడీ మెటీరియల్‌ని బహుమతులుగా అందజేశారు. నేతాజీ సేవా సమితి అధ్యక్షులు చుండూరి కృష్ణమూర్తి,ప్రధాన కార్యదర్శి పవనిభాను చంద్రమూర్తి, కనపర్తి రామారావు, తాటికొండ రంగ నాయకులు గుప్త,కొత్త వెంకటేశ్వర్లు, మణి బాబు, నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి



విశాలాంధ్ర – బాపట్ల టౌన్ : మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి తెలుగు దేశం నాయకులు పఠాన్ రాజేష్, లీగల్ సెల్ సీనియర్ నాయకులు దగ్గుమల్లి కిరణ్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పఠాన్ రాజేష్ మాట్లాడుతూ శాంతి,అహింస సత్యాగ్రహాలును ఆయుధాలుగా మలుచుకొని బ్రిటిష్ వారిపై పోరాటం చేసి క్విట్ ఇండియా వంటి నినాదాలతో కోట్లాది భారతీయులలో చైతన్య స్ఫూర్తిని రగిల్చి ప్రతి భారతీయుడు ఆ ఉద్యమంలో పాల్గొనేలా చేసి మన దేశ స్వతంత్రం ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. మహాత్మా గాంధీని జాతిపితగా భారతీయుల గుండెల్లో నిలిచిపో యారన్నారు. ఈ కార్యక్రమంలో జి.కనక దుర్గప్రసాద్,ఏడుకొండలు,ఉయ్యాల శివ, బుచ్చిబాబు, సంగీత ప్రసాద్, పి.బోయేజు తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

విశాలాంధ్ర – చీరాల రూరల్ : స్వచ్ఛతా హీ సేవ-2024లో భాగంగా స్వచ్ఛ భారత్ దివస్ కార్యక్రమాన్ని చీరాల మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహాత్మాగాంధీ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పి.శివసుబ్రహ్మణ్యం,ఈఓపీఆర్ అండ్ ఆర్‌డీ ఏ.రామకృష్ణ, ఏపీఓజి దాసు,సిహెచ్ సురేష్ బాబు,స్వచ్ఛ భారత్ కో-ఆర్డినేటర్ గవిని జగన్, సిబ్బంది, ఎంజీ ఎన్ఆర్ ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

విశాలాంధ్ర - రేపల్లె : మహాత్మా గాంధీ జన్మదినం సందర్భంగా రేపల్లె ఓల్డ్ టౌన్‌లో అంకమ్మ చెట్టు వద్ద గల బాపూజీ,పొట్టి శ్రీరాముల విగ్రహాలకు టీడీపీ నాయకులు,ఆర్యవైశ్య సంఘాల నాయకులు, పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన చేసిన సేవలను కొనియాడుతూ నివాళులర్పించారు. మహాత్ముని బోధనలు నేటి యువతరానికి ఎంతో అనుసరణీయమని మహాత్ముని అడుగుజాడల్లో నేటి యువత నడవవలసిన అవసరం ఎంతైనా ఉందని టీడీపీ సీనియర్ నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు.పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాలేపల్లి ఈశ్వర బాబు ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ,లాల్ బహుదూర్ శాస్త్రి, జవహర్లాల్ నెహ్రూ,వంటి జాతీయ నాయకులు స్వాతంత్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించడం వల్లనే మనం వారు అందించిన స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్నామన్నారు.మున్సిపల్ వైస్ చైర్మన్ టి.విశ్వనాథ గుప్త మాట్లాడుతూ గాంధీజీ కన్న కలలు గ్రామ స్వరాజ్యం తోనే సాధ్యమన్నారు. గాంధీజీ అందించిన సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, వైస్ చైర్మన్ విశ్వనాథ గుప్తా,ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షుడు ఎం.సుబ్బారావు,ఆలపాటి వేణుగోపాలరావు, వై.రాజేష్, టి.రాజేష్, ఎం.సుబ్బారావు,మల్లికార్జునరావు,హరినాథ్ బాబు, శ్రీనివాస రావు, మధుసూదన్ రావు, ఎస్.సత్యప్రసాద్, ఎస్.సుదర్శనం, ఏ.సత్య నారాయణ, కౌన్సిలర్ బొలిశెట్టి సత్యనారాయణ,ఆర్యవైశ్య మహిళా విభాగం ప్రతినిధులు ఎం.పద్మజ,గౌరీ రామకుమారి, నాగ లీల తదితర ఆర్యవైశ్య సంఘ నాయకులు పాల్గొన్నారు.

- రేపల్లె మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు.గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు,చైర్మన్ కట్ట మంగ, వైస్ చైర్మన్ విశ్వనాథ గుప్తా, ప్రశాంత్ కుమార్, కార్యాలయ మేనేజర్ శివప్రసాద్,ఆర్ఐ ప్రసాద్, ఆర్ఓ రత్నాంజలి,సీనియర్ అసిస్టెంట్ రోశయ్య, టిపి ఎస్.విజయలక్ష్మి, ఏఈలురోహిణి,జాన్ సామ్యూల్, కార్యాలయ ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.
- పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో గాంధీజీ విగ్రహానికి పట్టణ సీఐ మల్లికార్జునరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.
- రెవెన్యూ కార్యాలయ ఆవరణలో గల బాపూజీ విగ్రహానికి తాసిల్దార్ ఎం.శ్రీనివాసరావు పూలమాలవేసి నివాళులర్పించారు.రేపల్లె ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో గాంధీజీ విగ్రహానికి ప్రభుత్వ వైద్యశాల మెడికల్ ఆఫీసర్ సుధాకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆసుపత్రి సిబ్బంది,నర్సులు పాల్గొన్నారు.

పిట్టలవానిపాలెం : మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలను బుధవారం పిట్టలవానిపాలెం శాఖ గ్రంధాలయంలో గ్రంథాలయ అధికారి డాక్టర్ మోర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాపట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ తూనుగుంట్ల శ్రీనివాసరావు మహాత్మా గాంధీ పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశ స్వాతంత్రం కోసం అహింస ఆయుధంగా చేసుకుని బ్రిటిష్ ప్రభుత్వం నుండి మనకు స్వాతంత్రం తెచ్చిన మహానుభావుడు గాంధీ అని చెప్పారు.నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పిట్టలవానిపాలెం ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ పొన్నూరు శ్రీనివాసరావు, విజయరామరాజు, సుబ్బారెడ్డి, ఆర్యవైశ్య సంఘ నాయకులు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

నిజాంపట్నం : మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలను బుధవారం నిజాంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఎస్సై కెకె.తిరుపతిరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం ఎస్సై తిరుపతిరావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ దేశ స్వాతంత్రం కోసం అహింస ఆయుధంగా చేసుకుని బ్రిటిష్ ప్రభుత్వం నుండి మనకు స్వాతంత్రం తెచ్చిన మహానుభావుడు గాంధీ అని చెప్పారు.నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

యద్దనపూడి : మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుక లను మండలంలోని అన్ని గ్రామ లలో ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసి ల్దార్ రవి కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో షేక్ మహమ్మద్ అఖీబ్, పోలీస్ స్టేషన్లో ఎస్సై రత్నకుమారి గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పూనూరు గ్రామంలోని ఆర్య వైశ్య సంఘం గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చెక్క శ్రీనివాసరావు, గుర్రం హనుమం తరావు, కాకరపర్తి వెంకట కోటయ్య,నాగమల్లి సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, వాసు తదితరులు పాల్గొన్నారు.

చీరాల : గాంధీ మహాత్ముని స్ఫూర్తితో నేటి యువత సత్యం అహింస మార్గంలో నడవాలని చీరాల వైఎస్ఆర్సీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్ అన్నారు.గాంధీ జయంతి సందర్భంగా ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయం పోస్ట్ డాక్టర్ రీచర్చి స్కాలర్ డాక్టర్ పిఆర్‌కె ప్రసాద్ రాసిన గాంధీ వ్యాసం భువిని పావనం చేసిన దివ్య ఆత్మ స్వరూపుడు గాంధీ మహాత్ముడు అనే వ్యాసాన్ని చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కరణం వెంకటేష్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కరణం వెంకటేష్ మాట్లాడుతూ ప్రపంచం మెచ్చిన గాంధీ మహాత్ముని జీవిత రచనలు ఆవిష్కరించడం సంతోషంగా భావిస్తున్నానని నేటి యువ నాయకులు గాంధీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు,వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, తెళ్ళ రాంబాబు,వాసిమళ్ళ వాసు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల : బాపట్ల జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి ఏ.జి కాలేజీ రోడ్లోని పాత కోర్టు సముదాయంలో బుధవారం నిర్వహించారు.సముదాయంలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కుమారి జి.వాణి,అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎం.పవన్ కుమార్,అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.రుక్మిణి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ శాంతి,అహింస వంటి పద్ధతుల ద్వారా ఎంతటి కార్యాన్నైనా సాధించవచ్చునని స్వాతంత్ర్య సాధన ద్వారా నిరూపించారన్నారు.ఆనాడు ఆయన తెచ్చిన ఎన్నో సామాజిక సంస్కరణలు మహిళా సాధికార తకు పట్టంకటాయన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వినుకోట సత్యప్రసాద్, న్యాయవాదులు ఎన్.నరసింహారావు, జడ్.భాషా, ఆర్.వెంకటేశ్వర్లు, డి.భాస్కర్, కె.అవినాష్,కె.శేష్ కుమార్, శ్రీరామ్ మూర్తి, జాకబ్, నాగమోహని, లంబు సాంబయ్య,చలపతిరావు, వై.నరేష్,నాగయ్య,లేళ్ల శ్రీను, ఫిలిప్, బండి రామ్మూర్తి, మేక శ్యామలాదేవి, రవిబాబు, నటరాజన్, స్టాలిన్లీ, సతీష్ రాజా,బెంజి శరత్ తదితరులు పాల్గొన్నారు.

చీరాల : మహాత్మ గాంధీ జీవితం అదర్శ నీయమని దేశ స్వాతంత్ర పోరా టంలో సత్యం అహింస అనే రెండు ఆయుధాలతో పోరాడి స్వాతంత్రం సాధించారని వైఎస్ఆర్సీపీ ఇన్చార్జి కరణం వెంకటేష్ అన్నారు.గురువారం చీరాల మున్సిపాలిటీ పరిధిలోని జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా తెల్ల గాంధీ,నల్ల గాంధీ విగ్రహాలకి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కరణం వెంకటేష్ మాట్లాడుతూ మహనీయుల జీవితాలు నేటి యువతకు అదర్శలని మహాత్ముని జీవితం ఆచరించదగినదన్నారు. మహాత్ముని స్ఫూర్తితో ముందుకు సాగుదామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు,వైస్ చైర్మన్లు బొనిగల జైసన్ బాబు,శిఖకొల్లు రామసుబ్బులు,వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, చీరాల, వేటపాలెం మండల పార్టీ అధ్యక్షులుతదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ దుకాణంపై దాడి- 20 మద్యం బాటిళ్లు స్వాధీనం

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలో బెల్ట్ దుకాణంపై ఎస్సై మల్లిఖార్జున రావు తన సిబ్బందితో అకస్మిక దాడి నిర్వహించారు. బడ్డీ దుకాణం నిర్వాహకుడు కాటం వెంకట రెడ్డి ని అదుపులోనికి తీసుకుని ఆయన వద్ద నుండి 20 క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నేటి నుండి శరన్నవరాత్రులు

విశాలాంధ్ర-కొండపి : దసరా ఉత్సవాలను పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం నుండి శరన్నవరాత్రులను ఘనంగా నిర్వహించడానికి నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నారు. పలు ఆలయాలకు రంగులు వేసి విద్యుత్తు దీపాలతో, పూలతో ముస్తాబు చేస్తున్నారు. ఈ సందర్భంగా కొండపిలోని శివాలయం, కొండేపమ్మ దేవస్థానం, కామేపల్లి రోడ్ లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం, మద్దులూరు రోడ్డు లోని సాయిబాబా ఆలయం, పోలేరమ్మ దేవస్థానాలను సుందరంగా అలంకరిస్తున్నారు. ప్రతి సంవత్సరం వలే ఈ సంవత్సరము సైతం దాతల సహకారంతోనే పలు దేవాలయాల్లో పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ ఎండోమెంట్ అధికారులు తెలిపారు. అదేవిధంగా నవరాత్రుల్లో భాగంగా ప్రతిరోజు సాయంత్రం భక్తుల చేత భజనలు నిర్వహిస్తామని ఎండోమెంట్ అధికారులు తెలిపారు. తొలి రోజు భక్తులకు అమ్మవారు బాల త్రిపుర సుందరీ దేవి అవతారంలో దర్శనమిస్తారని, కాగా చివరి రోజు అమ్మవారు రాజరాజేశ్వరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు.

గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

విశాలాంధ్ర-పీసీపల్లి : గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయడం జరుగుతుందని ఈఓపిఆర్డి నాగమల్లేశ్వరి అన్నారు. బుధవారం మండలంలోని పెదఇర్లపాడు గ్రామ సచివాలయంలో సర్పంచ్ పోలం లక్ష్మీదేవి అధ్యక్షతన అధికారులు గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ స్వచ్ఛత హా సేవ 2024బి 25 సంవత్సరమునకు సంబంధించి గ్రామాల్లో అవసరమైన పనులను మౌలిక సదుపాయాలను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి నాగమల్లేశ్వరి అర్డబ్ల్యూఎస్ ఏఈ మోహన్ రావు ఏపీవో సుబ్బారావు సంబంధిత శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు కొండప నాయుడు శివరామయ్య పిల్లి కృష్ణారెడ్డి మాదాసు బ్రహ్మయ్య కొండారెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

గాంధీజీ, శాస్త్రికి నివాళులర్పించిన పామూరు పోలీసులు

విశాలాంధ్ర-పామూరు : జాతిపిత మహాత్మా గాంధీ, దేశ రెండవ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి ఉత్సవాల సందర్భంగా బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో గాంధీజీ లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలతో ఎస్ఐ టి కిషోర్ బాబు నివాళులర్పించారు. స్వాతంత్ర పోరాటంలో వారు చేసిన త్యాగాలు, పోరాటాలను గూర్చి స్మరించుకున్నారు.

వ్యర్థాలతో సంపద సృష్టి

విశాలాంధ్ర-ముండ్లమూరు : వ్యర్థాలనుండి సంపద సృష్టి కేంద్రాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఎంపీడీవో ఆర్ జనార్ధన్ అన్నారు. మండలంలోని ఈదర గ్రామంలో వర్మీ కంపోస్టు తయారు కేంద్రాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ వృధాగా పడవేసిన ప్లాస్టిక్ గాజు సీసాలతో అందమైన ఫ్లవర్ వాజులు తయారు చేసుకోవచ్చన్నారు. డిష్ వాష్ బార్లకు వచ్చే ప్లాస్టిక్ బాక్స్ తో గోడ అలంకరణ వస్తువులు, సముద్ర తీరం, ఇంటి నిర్మాణాలప్పుడు వచ్చే నున్నటిరాలను పేపర్ వైట్ గా తయారు చేసినవి ప్రజలకు ప్రదర్శించడం అయినది. అనంతరం క్లాప్ మిత్ర కే కృపారావు చేసిన సేవలను కొనియాడుతూ దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. ముందుగా మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈవో పి ఆర్ డి శ్రీదేవి, గ్రామ సర్పంచి వంగల పద్మావతి, పంచాయతీ కార్యదర్శిశ్రీనివాసరావు, వంగల శ్రీనివాసరెడ్డి, ఇరుగుల కొండారెడ్డి. పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జాతిపిత మహాత్మాగాంధీ లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను బుధవారం మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. దీనిలో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయంలో గాంధీ లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై ఆర్ సుమన్ తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మంజునాథ రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

నూతనం మద్యం పాలసీని తక్షణమే రద్దు చేయాలి

- పి ఓ డబ్ల్యు, ఐద్వా ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య సంఘాల డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : తెలుగుదేశం ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీని తక్షణమే రద్దు చేయాలని, సంపూర్ణ మద్యపాన నిషేధం వైపుగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.పద్మ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అమలు చేయబోతున్న నూతన మద్యపాలసిన రద్దు చేయాలని కోరుతూ అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున పి ఓ డబ్ల్యు, ఐద్వా , మహిళా సమాఖ్యల ఆధ్వర్యంలో ఒంగోలులో ప్రదర్శన నిర్వహించి గాంధీ విగ్రహం దగ్గర ధర్నా నిర్వహించారు. ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి పద్మ మాట్లాడుతూ సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు జరిగిన రోజుల్లో రాష్ట్రంలో క్రైమ్ రేటు బాగా తగ్గిపోయిందని ప్రమాదాల సంఖ్య తగ్గిందని కుటుంబాల ఆదాయం పెరిగి ప్రజల కొనుగోలు శక్తి పెరిగిందని గుర్తు చేశారు. ప్రజల జీవితాల్లో అల్లకల్లోలం సృష్టిస్తున్న నూతన మద్యం పాలసీని తక్షణమే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య కార్యదర్శి ఎన్.విజయ అధ్యక్ష వహించారు. ఈ సభలో ఐద్వా నుంచి కే.రమాదేవి మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు ఒక మాట వచ్చిన తర్వాత మరొక మాట మాట్లాడడం పాలకులకు అలవాటైందని విమర్శించారు. నూతన మద్యం పాలసీ విధానంలో మద్యంపై వచ్చే ఆదాయం ప్రభుత్వానికి కాకుండా ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పటమే ఈ పాలసీ ప్రధాన ఉద్దేశం అన్నారు. రాష్ట్రం మద్యం వరదలై పారడం ద్వారా వచ్చే ప్రజల ఆదాయాన్ని లూటీ చేసి, ప్రైవేటు కాంట్రాక్టర్లు కు కట్టబెట్టడం తప్ప ఇందులో ప్రజాసంక్షేమం ఏమీ లేదన్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నుండి విజయగారు మాట్లాడుతూ రాష్ట్రంలో షాపుల సంఖ్య 2900 నుండి 3600 కి పెంచి ప్రజల సంపాదనని లూటీ చేసి ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడమే చంద్రబాబు ఉద్దేశమని ఆమె విమర్శించారు. ఐద్వా నుంచి ఎస్కే నాగూర్ జి .ఆదిలక్ష్మి బి. రాజలక్ష్మి, బి. గోవిందమ్మ, కె .రాజేశ్వరి, ఎస్. ఇంద్ర జ్యోతి, మహిళా సమైక్య ఎం. విజయ, పిఓడబ్ల్యు నుండి జిల్లా అధ్యక్షులు శాఖమూరి భారతి కార్యదర్శి వాకా మంజుల జిల్లా నాయకులు సిహెచ్ పద్మ, అమ్మాజీ, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి జిల్లా స్థాయి పోటీ పరిక్షకు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-కొండపి : వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి మండల స్థాయి చెకుముకి పోటీ పరిక్షలో పాల్గొని ప్రథమ శ్రేణి సాధించిన విద్యార్థులను అక్టోబరు 27వ తేదిన జరుగబోవు జిల్లా పోటీలకు ఎంపిక చేశామని జె.వి.వి. నాయకులు జి.నాగేశ్వర రావు బుధవారం తెలియజేశారు. జిల్లా పోటీలకు ఎంపికైన విద్యార్థులకు, పాఠశాలలకు అభినందనలు తెలిపారు.కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఐ.మధు-8వ తరగతి, జి.ఎస్.ఎల్.ఎన్.ఎస్.గుప్త-9వ తరగతి, ఐ.చంద్రశేఖర్-10వ తరగతి మరియు పాపారావు పబ్లిక్ స్కూలు, ఉప్పలపాడు విద్యార్థులు ఎం.యామిని-8వ తరగతి, ఎస్.సౌమ్య-9వ తరగతి, పి.వి.విజయశ్రీ-10వ తరగతి జిల్లా పోటీకి ఎంపికైనట్లు నాగేశ్వరరావు తెలిపారు. విద్యార్థుల ఎంపికలో కొండపి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సి. హెచ్.సుబ్బారావు, ఆరోగ్య పర్యవేక్షకులు కోటపాటి లక్ష్మి నరసింహం మరియు నేతివారిపాలెం, ముప్పవరం, ఉప్పలపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ప్రైవేట్ పాఠశాలలైన సహజానంద, శాంతినికేతన్, హ్యాపీ కిడ్స్, పాపారావు పబ్లిక్ స్కూలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : నర్రా సుబ్బయ్య

విశాలాంధ్ర - నిజాంపట్నం : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం అని జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య అన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చేపట్టే కొత్త పనులను గుర్తించేందుకు బుధవారం నిజాంపట్నంలోని గ్రామ సచివాలయం-1లో నిర్వహించిన గ్రామసభలో ముఖ్యఅతిథిగా అయన హాజరయ్యారు.గాంధీ జయంతి సందర్భంగా తొలుత గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల కాలంలోనే రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తూ సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమా లను ప్రభుత్వం చేపట్టిందన్నారు.దీంతో రాష్ట్ర ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నార న్నారు. గ్రామాలలో పూర్తి స్థాయిలో పనులు చేసుకునేందుకు ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ద్వారా నిధులను కేటాయిస్తుందన్నారు.దానికి అనుగుణంగా ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టి గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని చెప్పారు.అందుకు అవసరమైన ఉపాధి హామీ పనులను గుర్తించి ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు.అనంతరం పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు.ఈ కార్యక్రమంలో మోపిదేవి హరనాథ్ బాబు,సర్పంచ్ పోలేరమ్మ, ఎంపీటీసీ నాజర్ ఖాన్,ఉప సర్పంచ్ మార్కండేయులు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్,టీడీపీ కార్యకర్తలు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మంచి మనుషులకు పదవి అలంకారం

విశాలాంధ్ర - చీరాల : ప్రజలకు మంచి చేయాలనుకునే మంచి మనుషులకు పదవులు అలంకార ప్రయమని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నూకసాని బాలాజికి రాష్ట్ర స్థాయిలో పదవి రావడం ఆనందంగా ఉందని నియోజకవర్గ ఆర్యవైశ్య ప్రముఖులు పేర్కొన్నారు. గురువారం ఒంగోలులోని నూకసాని బాలాజీ నివాసంలో చీరాల ఆర్యవైశ్య ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు మాట్లాడుతూ రాజకీయాలలో అట్టడుగు స్థాయి నుంచి ఉన్నత స్థాయి బాలాజీ చేరారని అందరితో సత్సంబంధాలు కలిగి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడికి కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర స్థాయి పదవి రావడంతో మర్యాద పూర్వకంగా కలిశామన్నారు.ఈ కార్యక్రమంలో వెన్నెల బ్రదర్స్ కిరణ్, రమేష్, ఎంజీసి మార్కెట్ సెక్రటరీ తాత కుమారస్వామి,సూరత్ సత్యం,కాకరపర్తి సుబ్బారావు, గుర్రం రాఘవ, గణేష్ యూత్, బాల టీమ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉపాధ్యాయుల డిమాండ్ల సాధనకు సత్యాగ్రహ దీక్ష

విశాలాంధ్ర - రేపల్లె : మున్సిపల్ స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్లుకు, హెచ్ఎంలుగా పదోన్నతి కల్పించాలి, మున్సిపల్ ఉపాధ్యాయులకు జీపీఎఫ్.సౌకర్యం అమలు చేయాలి, మున్సిపల్ హైస్కూల్లో పనిచేస్తున్న సెకండ్ గ్రేట్ ఉపాధ్యాయులకు సినీయారిటీ ప్రకారం పదోన్నతి కల్పించాలని,అప్ గ్రేడ్ స్కూళ్లలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం రేపల్లె మున్సిపల్ కార్యాలయం బయట ఉపాధ్యాయులు సత్యాగ్రహ దీక్ష చేపట్టారు.రాష్ట్రవ్యాప్తంగా యుటిఎఫ్ ఇచ్చిన పిలుపుమేరకు రేపల్లెలో బుధవారం సత్యాగ్రహ దీక్ష చేపట్టినట్లు పట్టణ యుటిఎఫ్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రేపల్లె పట్టణ నాయకులు మర కా శ్రీనివాసరావు, వంగర శ్రీనివాసరావు, డొక్కు శ్రీనివాసరావు, యు మృత్యుంజయరావు,రత్నబాబు,రవిబాబు తదితరులు దీక్షలో పాల్గొన్నారు.తొలుత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

సామూహిక పితృ తర్పణాలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మహాలయ అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని వాడరేవు గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న అమరావతి గ్రీన్ డెవలపర్స్ ప్రాంగణంలో గాయత్రి పరివార్ చీరాల శాఖ ఆధ్వర్యంలో సామూహిక పితృ తర్పణాలు నిర్వహించారు. చీరాల లోని బ్రాహ్మణ ఆరామ క్షేత్రంలో నిర్వహించిన సామూహిక పితృ తర్పణాల కార్యక్రమంలో బ్రాహ్మణులు పెద్ద యెత్తున పాల్గొన్నారు.పురోహితులు శనగవరపు నాగమల్లేశ్వరశర్మ ఆధ్వర్యంలో సాంప్రదాయ బద్ధంగా పితృదేవతల తర్పణ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. ఎంవి చలపతిరావు,కరవది భానుప్రకాష్ కుమార్,అప్పాజోస్యుల వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్, కళ్యాణ్ శర్మ, అగస్త్యరాజు భాస్కర్, అధిక సంఖ్యలో బ్రాహ్మణులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సంస్థాగత నిర్మాణంలో భాగస్వాములవుదాం

విశాలాంధ్ర - రేపల్లె : భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ప్రతి 6 సంవత్సరాలకు ఒకసారి సభ్యత్వ నమోదును పునరుద్ధరించుకొని పార్టీ నిర్మాణాన్ని పెంచుకునే దిశలో భాగంగా బుధవారం పట్టణంలోని నెహ్రూ విగ్రహం సెంటర్లో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధాని నరేంద్ర మోడీ ఢిల్లీ కేంద్ర కార్యాలయంలో జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా చేతుల మీదుగా సభ్యత్వం చేసుకోవడం జరిగింది.నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా 10 సంవత్సరాల కాలంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి 2047 నాటికి భారతదేశాన్ని వికసిత్ భారత్‌గా అభివృద్ధి చేయాలని,నరేంద్ర మోడీ ఆశయం,అలాగే యువతకు ఉపాధి, మహిళా సాధి కారత, రైతులకు గిట్టుబాటు ధరలు, ఎరువుల సబ్సిడీ, ప్రధానమంత్రి ఆవాస్,కోట్లాదిమందికి ఇల్లు, అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి, భారతదేశాన్ని ప్రపంచంలోనే విశ్వగురు స్థానంలో నిలబెట్టిన మోడీకి మద్దతు తెలుపుతూ భారతీయ జనతా పార్టీలో సభ్యులుగా చేరి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరుతున్నామ న్నారు.ఈ కార్యక్రమంలో సభ్యత్వ ఇంచార్జ్ రాంపల్లి జగన్నాథ శాస్త్రి ,రేపల్లె టౌన్ ప్రెసిడెంట్ అన్నం సాయి వరప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి మొద్దు సురేష్, సిహెచ్ కిషోర్ బాబు,మోర్ల కృష్ణ ప్రసాద్,నాగ లీల,అంద్రా జు రామరాజు, కనికచర్ల లక్ష్మీ ప్రసాద్,విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహణ

విశాలాంధ్ర-తాళ్లూరు : వాహనదారులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని తాళ్లూరు ఎస్సై మల్లిఖార్జున రావు కోరారు. తాళ్లూరులో బుధవారం ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్ లేకుండా నడుపుతున్న వాహనదారులను పరిశీలించి కౌన్సిలింగ్ నిర్వహించారు.

కొనకనమిట్ల పోలీస్ స్టేషన్లో గాంధీ జయంతి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్టలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది , జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. జాతిపిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ మురళి కృష్ణ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పందెం రాయుళ్లు అరెస్ట్

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని కొట్టాలపల్లి గ్రామంలో కోడి పందాలు ఆడుతున్న పందెం రాయుళ్లను వెలిగండ్ల ఎస్సై మధుసూదన్ రావు బుధవారం శాఖ చక్యంగా ఇద్దరిని పట్టుకొని అరెస్టు చేశారు వారి వద్ద నుండి 2300 రూపాయలు నగదు జమ చేశారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎటువంటి అసంఘటిత కార్యక్రమాలు చేపట్టిన చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ తనిఖీలలో అచ్చిరెడ్డి కానిస్టేబుల్ పాల్గొన్నారు.

మహాత్మా గాంధీ జయంతి

విశాలాంధ్ర-చీమకుర్తి : జాతిపిత మహాత్మా గాంధీ 15వ జయంతి వేడుకలు లైన్స్ క్లబ్ ఆఫ్ చీమకుర్తి మరియు చీమకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వాసవి కళ్యాణ మండపం నందు నిర్వహించారు. మెయిన్ రోడ్ లోని జవహర్ హాస్పిటల్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. బస్టాండ్ సెంటర్లోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం వాసవి కళ్యాణ మండపంలో మహాత్మా గాంధీ జయంతి సభ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు హేమ సుందరం అధ్యక్షతన జరిగింది.అనంతరం వాసవి యూత్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ప్రభుత్వ స్థాయిలో పనిచేస్తున్న ఉద్యోగులకు, అంగన్వాడీ ఆయాలకు, ఉత్తమ ఆశ వర్కర్లకు బహుమతులు అందరు చేశారు. 50 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించారు. లైన్స్ క్లబ్ డైరెక్టర్ చలువాది రమేష్, సెక్రెటరీ గెలాక్సీ డైరెక్టర్ ముత్యాల ప్రసాద్, ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి మద్ది వెంకట్రావు, వాసవి యూత్ అధ్యక్షులు జి. శరవన్, మున్సిపల్ మాజీ చైర్మన్ కొత్రపు రాఘవరావు, పెన్షన్ సంఘాల అధ్యక్షులు మర్రి లక్ష్మీనారాయణ, లైన్స్ క్లబ్ వైస్ గవర్నర్ ఆర్.లక్ష్మీనారాయణ, పి.విజయకుమార్, నల్లూరి వెంకటేశ్వరరావు, నూనె వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మాగుంట, మంత్రి స్వామిలకు అభినందనలు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మర్రిపూడి గ్రామసభకు విచ్చేసిన ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు డోలా బాల వీర ఆంజనేయ స్వామిని ,బుధవారం కొనకనమిట్ల, పొదిలి, మరిపూడి మండలాల ఏపీటీఎఫ్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. వారికి పూలమాలలు వేసి శాలవాలను కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మరిపూడి మండల అధ్యక్షుడు బేతపూడి కిషోర్ బాబు, రాష్ట్ర కౌన్సిలర్లు కే శ్రీనివాసరావు, పీవీ కృష్ణయ్య, కె రమేష్, కె నారాయణ అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

నూకసానికి పలువురు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు భాగ్యనగర్ లోని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమితులైన ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీని భారీ గజమాలతో సత్కరించి అభినందనలు తెలియజేసిన కావలి జవహర్ భారతి కళాశాల పూర్వ మిత్రులు కెవివి సత్యనారాయణ స్వామి, కావలి జవహర్ భారతి కళాశాల విద్యార్థి యూనియన్ మాజీ అధ్యక్షులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ షాహల్ హమీద్, ఎం వెంకటేశ్వర్లు రిటైర్డ్ ఎంపీడీవో గుడ్లూరు, ఎం వాసు, ఎం వెంకటేశ్వర్లు ఒంగోలు, పోలిశెట్టి వెంకట సురేష్ అడ్వకేట్ కావలి, నెల్లూరు జిల్లా మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పెంచల బాబు యాదవ్, రవీంద్రబాబు మాజీ ఎంపీపీ దుత్తలూరు ఉన్నారు.

రాష్ట్రస్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర-బేస్తవారిపేట : హరి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో బేస్తవారిపేటలో జరిగే రాష్ట్రస్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను కంభం ఎస్ఐ నరసింహారావు, బేస్తవారిపేట ఎస్సై రవీంద్రారెడ్డిలు బుధవారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలని, క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు హరి ఎడ్యుకేషనల్ సొసైటీ యాజమాన్యం తీసుకున్న స్ఫూర్తి అభినందనీయమని కొనియాడారు. ఈ క్రికెట్ టోర్నమెంట్లో మొదటి బహుమతి రూ. 1,00,000 లు, ద్వితీయ బహుమతి రూ. 50,000 లు, తృతీయ బహుమతి రూ. 30,000 లను హరి ఎడ్యుకేషనల్ సొసైటీ వారు అందజేస్తారని, మండలంలోని పరిసర ప్రాంత క్రికెట్ ప్రేమికులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్గనైజింగ్ కమిటీ తెలియజేశారు. ఈ టోర్నమెంట్లో పలు జిల్లాలకు చెందిన 28 టీములు పాల్గొన్నట్లు ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు ఆదిత్య తెలిపారు. ఈ కార్యక్రమంలోఆర్గనైజర్ హరినాథ్ రెడ్డి, క్రీడాకారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా మహాత్ముడి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- దొనకొండ: స్థానిక రైల్వే ఆవరణలో గల మహాత్మ గాంధీ విగ్రహానికి రైల్వే ఉద్యోగి పింఛన్ అసోసియేషన్ అధ్యక్షులు కోలా కృపారావు, సీపీయం మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య, ప్రభు చారిటబుల్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వాహకులు ఆదిమూలపు ప్రభుదాసు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేఖంగా పోరాడి స్వాతంత్ర సాధనలో జాతీ పితగా మన్ననలు పొంది మతోన్మాద శక్తుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన అమరజీవి గాంధీజీ అంటూ వారు కోనియాడారు. అనంతరం స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమంలో కొండా వెంకటేశ్వర్లు, కుందుర్తి అనిల్, బాలరాజు, మల్లెల ఆనంద్, ఐజక్ దయన్, సంతోష్, ఫ్రాన్సీస్, కిరణ్, సుధాకర్, మరియదాసు, యాకోబు, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా అధ్యక్షుడి ప్రమాణ స్వీకరానికి తరలిరండి

విశాలాంధ్ర-దొనకొండ: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా దర్శి ఎమ్మెల్యే డా.బూచేపల్లి శివప్రసాదరెడ్డిని ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంపిక చేశారు. ఈ నెల 4వ తేది శుక్రవారం ఒంగోలులోని నూతన పార్టీ కార్యాలయంలో శివప్రసాదరెడ్డి అధ్యక్షునిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్టారెడ్డి తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, కర్నాటి ప్రసన్నాంజనేయరెడ్డి, గుంటు పోలయ్య, నూనె వెంకటరెడ్డి, కాలూరి రమణయ్య, దగ్గుల వెంకటేశ్వరరెడ్డి, ఇండ్ల శ్రీను, గొంగటి పోలిరెడ్డి తదితరులున్నారు.

ప్రైవేటుకు మద్యం షాపులు

- మొదలైన దరఖాస్తుల స్వీకరణ
- జిల్లాలో 195 షాపులకు గ్రీన్ సిగ్నల్
- మొదటిరోజు అప్లికేషన్స్ నిల్
- 11న లాటరీ విధానం ద్వారా లైసెన్సు దారుల ఎంపిక
- 12 నుంచి ప్రైవేటు కొత్త మద్యం షాపులు ఏర్పాటు
- తగ్గనున్న ధరలు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు :
రాష్ట్రంలో రెండేళ్ల కాల పరిధిలో నూతన మద్యం విధానానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆర్డినెన్స్ ద్వారా రద్దు చేసిన ప్రభుత్వం ప్రైవేటు వ్యక్తులకు మద్యం లైసెన్సులు ఇచ్చి షాపుల నిర్వహణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం విధితమే. బుధవారం నుంచి షాపులకు దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. జిల్లా వ్యాప్తంగా 195 మద్యం దుకాణాలను కేటాయించారు. వీటిలో పది శాతం కల్లు గీత కార్మికులకు రిజర్వేషన్ కల్పించగా మిగిలిన వాటికి ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు రుసుము రూ.2 లక్షలుగా కేటాయించారు. లాటరీ విధానంలో షాపులను కేటాయిస్తారు. షాపు రానివారికి దరఖాస్తు రుసుము రెండు లక్షలు చెల్లించబడవు. దీంతో దరఖాస్తులు చేసేందుకు ఎక్కువ మంది ఆసక్తి కనపరచడం లేదు. మొదటిరోజు బుధవారం జిల్లాలో ఒక్క దరఖాస్తు కూడా రాలేదని ఎక్సైజ్ అధికారులు వెల్లడించారు. ఈ నెల 10వ తేది వరకు మద్యం షాపులకు దరఖాస్తు చేసుకోవచ్చు. 11న కలెక్టర్ సమక్షంలో ఒంగోలులోని ఎన్‌జీవో హోంలో లాటరీ పద్ధతి ద్వారా షాపులు కేటాయిస్తారు. 12వ తేది దసరా రోజు కొత్తగా ఎవరికైతే షాపు దక్కించుకుంటారో 12వ తేది నుంచి ప్రారంభోత్సవం చేసుకోవచ్చు. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందాయి.

సిండికేట్ అవుతున్న వ్యాపారస్తులు :

జిల్లాలో కేటాయించిన 195 షాపులకు గాను పది శాతం కల్లు గీత కార్మికులకు కేటాయించగా మిగిలిన షాపులను దక్కించుకునేందుకు జిల్లాలో మద్యం వ్యాపారస్తులు సిండికేట్ అవుతున్నారు. ఒక్కో షాపుకు దరఖాస్తు ఫీజు రెండు లక్షలు విధించడంతో కొత్తవారికి మద్యం షాపులకు దరఖాస్తు చేసుకునేందుకు వెనకడుగు వేస్తున్నారు. ఇప్పటి వరకు మద్యం వ్యాపారంలో మునిగి తేలిన వ్యాపారస్తులు సిండికేట్‌గా మారి ఎక్కువగా వ్యాపారం ఉండే షాపులకు దరఖాస్తులు వేసేందుకు సిద్ధమవుతున్నారు. ఐదు లక్షలు జనాభా లోపు ఉన్న ప్రాంతానికి ఐదు లక్షలకు పైగా ఉన్న జనాభాకు మద్యం వ్యత్యాసం ఉంది. ముఖ్యంగా జిల్లా కేంద్రమైన ఒంగోలులో పాతకూరగాయల మార్కెట్, కర్నూలు రోడ్డు, అద్దంకి బస్టాండ్, ఆర్టీసి బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేయబోతున్న ప్రైవేటు మద్యం షాపులకు భారీగా డిమాండ్ ఉంది. అదే విధంగా చీమకుర్తి మండలం మర్రిచెట్లపాలెం, కొత్తపట్నం, వీరితో పాటు దరిశి, మార్కాపురం, యర్రగొండపాలెం, గిద్దలూరు, కనిగిరి నియోజకవర్గాలలోని మండల కేంద్రాల్లో కొన్ని షాపులను కైవసం చేసుకునేందుకు ఎక్కువ మంది ఆసక్తి కనపరుస్తున్నారు. ఆ షాపులకు దరఖాస్తులు పెరిగే అవకాశం లేకపోలేదు. మండలాల్లోని రూరల్ ప్రాంతాల్లో కేటాయించిన మద్యం షాపులకు దరఖాస్తులు తగ్గే అవకాశం కూడా లేకపోలేదు. 2019కి ముందు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మద్యం షాపుకు దరఖాస్తు ఫీజు 25 నుంచి 50 వేల లోపు ఉంది. అలాంటిది ప్రస్తుతం దరఖాస్తు ఫీజు రెండు లక్షలు పెంచడంతో కొత్తవారు మద్యం షాపులకు దరఖాస్తు చేసుకునేందుకు వెనుకడుగు వేస్తున్నారు. దీంతో పాత వ్యాపారస్తులే సిండికేట్‌గా మారి ఎక్కువ మద్యం షాపులను కైవసం చేసుకునేందుకు పక్కా ప్లాన్‌తో ముందడుగు వేస్తున్నారు.

నేటి నుంచి దసరా మహోత్సవాలు

విశాలాంధ్ర-దర్శి : దసరా మహోత్సవం సందర్భంగా ఈ నెల మూడవ తేదీ నుండి 12వ తేదీ వరకు దర్శి నగర పంచాయతీ పొదిలి రోడ్డులో ఉన్న దద్దాలమ్మ దేవస్థానంలో దద్దాలమ్మ తల్లి శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు దద్దాలమ్మ దేవస్థానం ఆలయ ధర్మకర్త జూపల్లి దాసయ్యానాయుడు, కార్తీక్ శర్మ ఒక సంయుక్త ప్రకటనలో విలేకరులకు తెలిపారు. మూడో తేదీ గురువారం బాల త్రిపుర సుందరీ దేవి గాను, నాలుగవ తేదీ శుక్రవారం గాయత్రి దేవి గాను,ఐదో తేదీ శనివారం అన్నపూర్ణాదేవి గాను, ఆరవ తేదీ ఆదివారం లలిత త్రిపుర సుందరి దేవి గాను,ఏడో తేదీ సోమవారం శ్రీ స్వర్ణ కవచాలం కృత దుర్గాదేవి గాను, ఎనిమిదవ తేదీ మంగళవారం శ్రీ మహాలక్ష్మీదేవి గాను, 9వ తేదీ బుధవారం శ్రీ సరస్వతీ దేవి గాను, పదవ తేదీ గురువారము శ్రీ దుర్గా దేవి గాను, 11వ తేదీ శుక్రవారం శ్రీ మహిషాసుర మర్దిని గాను, 12వ తేదీ శనివారం శ్రీ రాజరాజేశ్వరిదేవిగాను ప్రతిరోజు అలంకరణ లతో పూజా కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు.ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు భక్తులతొ భజన కార్యక్రమం ఉంటుందని, అనంతరం వచ్చిన భక్తులకు లాటరీ పద్ధతిద్వారా బహుమతులు అందజేస్తారన్నారు.

ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం స్పందించదా?

ఎస్టీయు రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి

విశాలాంధ్ర-ఒంగోలు : ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమని ఎస్.టి.యు రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఒంగోలులోని సిపిఐ ఆఫీసునందు ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు కె.యర్రయ్య అధ్యక్షతన జరిగిన జిల్లా తృతీయకార్యవర్గ సమావేశంలో పాల్గొన్న రఘునాథరెడ్డి మాట్లాడుతూ, జడ్పీపిఎఫ్, ఎపిజిఎల్ఐ, సరెండర్ లీవ్,మెడికల్ రీయంబర్స్ మెంట్ తదితర బిల్లుల చెల్లింపులో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని నిరసిస్తున్నామన్నారు. పదకొండవ పీఆర్సీ మరియు డిఎ బకాయిలు ఎపుడు చెల్లిస్తారో స్పష్టత ఇవ్వాలన్నారు. ఎస్టీయు కేవలం ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారంలోనే కాక సామాజికసేవా పరంగా వరదబాధితులకు విరాళాలు సేకరించి, కలెక్టర్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం, మోడల్ టెట్ మరియు డిఎస్సీ నిర్వహణ లాంటి కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ జీతాల నుండి ప్రతి నైల మినహాయించి, వారి ఖాతాల యందు పొదుపు చేసుకున్న సొమ్మును కూడా, నెలల తరబడి చెల్లించకుండా, ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. స్పందించాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం బాధాకరమన్నారు. రాష్ట్రకార్యవర్గసభ్యులు పి.రమణారెడ్డి, బి.వెంగళరెడ్డి, చల్లా శ్రీనివాసులు మాట్లాడుతూ సిపియస్ ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఎ బకాయిల విషయంలో సవతితల్లి ప్రేమ కన పరుస్తున్నారని, వెంటనే సిపియస్ ఉద్యోగులకు రావాల్సిన డిఎ బకాయిలను చెల్లించాలన్నారు. సకాలంలో డబ్బులు అందక వివాహాలు లాంటి అత్యవసర కార్యక్రమాలను కూడా వాయిదా వేసుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. పదవీవిరమణ తరువాత చెల్లించాల్సిన అర్ధవేతనశెలవుల నగదును చెల్లించక పోవడం అన్యాయమన్నారు. హెల్త్ కార్డులు పనిచేయక, వైద్య ఖర్చుల నిమిత్తం అప్పులు చేసి,చెల్లించిన మెడికల్ రీయంబర్స్ మెంట్ బిల్లులను రకరకాల కారణాలతో పెండింగులో పెట్టడం సరికాదన్నారు. వాటికి మోక్షం కలిగించాలన్నారు. పన్నెండవ పీఆర్సీలో జరుగుతున్న జాప్యం కారణంగా వెంటనే 30శాతం మధ్యంతరభృతిని ప్రకటించాలన్నారు. ప్రభుత్వం చేసే విద్యాసంస్కరణలు విద్యావ్యవస్థకు మేలు చేసేవిగా ఉండాలే తప్ప విద్యను దూరం చేసి, పిల్లల భవి ష్యత్తును దెబ్బతీసే విధంగా ఉండకూడదన్నారు. ఇచ్చిన హామీ మేరకు సి.పి.ఎస్ ను రద్దు చేసి ఓపియస్‌ను అమలు చేయాలే తప్ప జిపిఎస్,యుపియస్ లాంటి ఏ ప్రత్యామ్నయాన్ని అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. కెజిబివి ఉద్యోగులను రెగ్యులర్ చేసి ఎంటిఎస్ వర్తింపజేయాలన్నారు. గాంధీజయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సంధర్భంగా సమావేశంలో మహాత్మాగాంధీ మరియు శాస్త్రి ల చిత్రపటాలకు పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి జి.నరసింహారెడ్డి, జిల్లా ఆర్థికకార్యదర్శి డి.నాగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు మౌలాలి, సిద్దిక్, కోటేశ్వరరావు, నభీఖాన్, రామ చంద్రారెడ్డి, కోటాచారి, వెంకటేశ్వర్లు, మల్లేశ్వరి, మాల్యాద్రి, గాలెయ్య, రంగారావు, మండలశాఖల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యవర్గసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే లక్ష్యం

మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు :
పేదప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. సబ్‌కి యోజన సబ్కా వికాస్ కార్యక్రమం కింద బుధవారం ఉదయం కొండపి నియోజక వర్గం, మర్రిపూడి గ్రామ పంచాయతీలో జరిగిన ప్రత్యేక గ్రామ సభలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా బాల వీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ. తమీమ్ అన్సారియా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆధార్ కేంద్రాన్ని, మెడికల్ క్యాంపు ను సందర్శించారు. మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సబ్ కి యోజన సబ్కా వికాస్ కార్యక్రమం కింద మర్రిపూడి గ్రామ పంచాయతీనీ ఎంపిక చేయడం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ ఎంపిక వలన మర్రిపూడి గ్రామ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందన్నారు. మర్రిపూడి గ్రామ ఎస్.సి కాలనీకి 15 లక్షలు, రాజుపాలెం గంగపాలెం కు 15 లక్షలు సిమెంట్ రోడ్లులు, కాలువల నిర్మాణానికి మంజూరు చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా కొండమీద లక్ష్మీనరసింహం దేవస్థానం సిమెంట్ రోడ్డు నిర్మాణానికి 50 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ చిరంజీవి, డీపీఓ ఉషారాణి, డిఆర్డిఎ పిడి వసుంధర, డ్వామా పిడి జోసఫ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులే సమాజంలో నిజమైన హీరోలు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : పరిసరాల పరిశుభ్రత కోసం నిరంతరం శ్రమిస్తున్న పారిశుద్ధ్య కార్మికులే సమాజంలో నిజమైన హీరోలు అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ, సచివాలయాలు వాలంటీర్ల శాఖ మాత్యులు డోలా. బాలవీరాంజనేయ స్వామి అన్నారు. బుధవారం ఒంగోలు మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఉత్తమ పారిశుధ్య కార్మిక పురస్కారాల ప్రదానోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మేయర్ శ్రీమతి గంగాడ సుజాత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహాత్మ గాంధీజీ స్ఫూర్తితో స్వచ్ఛమైన గ్రామాలు, పరిసరాలు ఆవిష్కృతమయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా పారిశుధ్య కార్మికులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని కొనియాడారు. వరదల సమయంలో విజయవాడ వెళ్లి పారిశుద్ధ్య కార్మికులు అందించిన సేవలు చిరస్మరణీయమని ప్రశంసించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత సమాజంలోని ప్రతి ఒక్కరి పైనా ఉందని ఆయన అన్నారు. ఎంపీ మాట్లాడుతూ అహింసా, స్వచ్ఛత గాంధీజీ చూపిన మార్గాలని అన్నారు. మహాత్ముడు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని, జాతిపితను యువత ఆదర్శంగా తీసుకుని ముందడుగు వేయాలని ఆయన పిలుపునిచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాల శుభ్రత, వ్యక్తిగత శుభ్రత విషయంలో కేవలం మాటలు మాత్రమే కాకుండా చేతల్లో చూపిన వ్యక్తి గాంధీజీ అని అన్నారు. ఆయన జయంతి సందర్భంగా జిల్లా వ్యాప్తంగా గత 15 రోజులుగా ' స్వచ్ఛత హీ సేవ 'పేరుతో పలు కార్యక్రమాలు నిర్వహించామన్నారు. పారిశుధ్య కార్మికులకు జిల్లా యంత్రాంగం ఎల్లవేళలా అండగా ఉంటుందని చెప్పారు. మేయర్ మాట్లాడుతూ సమాజ ఆరోగ్యం కోసం పరిసరాలను శుభ్రంగా ఉంచుతున్న కార్మికుల ఆరోగ్య బాధ్యతను ప్రభుత్వం తీసుకుందని చెప్పారు.

మహాత్ముని స్ఫూర్తితో జిల్లా అభివృద్ధి

జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి సందర్భంగా ఒంగోలు గాంధీ రోడ్ లోని ఆయన విగ్రహానికి మంత్రి బాలవీరాంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఒంగోలు ఆర్డిఓ సుబ్బారెడ్డి, తహసీల్దార్ వాసు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ బాధ్యతగా భావించాలి

మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి

విశాలాంధ్ర-సింగరాయకొండ రూరల్ : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అనే నినాదంతో మహాత్మా గాంధీ కలలుగన్న స్వచ్ఛ భారతావనిని సాధించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి బుధవారం సింగరాయకొండ మండలం పాకల బీచ్‌లో నిర్వహించిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పిలునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, పలు కళాశాలల విద్యార్థులతో కలిసి మంత్రి బీచ్ లోని వ్యర్థాలను తొలగించారు. అనంతరం మంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మనం ఆరోగ్యంగా ఉండగలమని,పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి సామాజిక బాధ్యతని ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దేశాన్ని రాష్ట్రాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా మార్చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు .ఈ నేపథ్యంలోనే టిడిపి హయాంలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ద్వారా చెత్త నుండి సంపద సృష్టించామని, ప్రతి గ్రామంలోనూ డంపింగ్ యార్డులు నిర్మించామని, గ్రామాల్లో పరిశుభ్రత పచ్చదనాన్ని పెంపొందించామని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ కలలుగన్న స్వచ్ఛ భారతావనిని సాధించేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పలు కాలేజీల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

కదిరి బాబురావు విద్యాసంస్థలలో మహాత్మా గాంధీ జయంతి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సిఎస్ పురం కదిరి బాబురావు వ్యవసాయ, ఉద్యాన కళాశాలలో మహాత్మా గాంధీ జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యాసంస్థల డీన్స్ డాక్టర్ రఘుపతి, డాక్టర్ పి. వీరన్న గౌడ్‌లు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమం ఆఫీస్ వ్యవహారాల ఇంచార్జ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సుస్మిత ఆధ్వర్యంలో నిర్వహించారు.

లాల్ బహుదూర్ శాస్త్రికి ఘననివాళి

విశాలాంధ్ర-దర్శి : మాజీ ప్రధాని స్వర్గీయ లాల్ బహుదూర్ శాస్త్రికి బిసి సంఘం నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. స్థానిక దరిశి ఎంపీడీవో ఆఫీస్ ఆవరణంలో నాయి బ్రాహ్మణ సేవసంక్షేమసంఘం రాష్ట్రదళితసేన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారత మూడోప్రధాని మొట్టమొదటి రైల్వేశాఖ మంత్రివర్యులు లాల్ బహుదూర్ శాస్త్రి 120వ జయంతిసభ అన్నవరపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన సభా కార్యక్రమం జరిగింది. బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పీడీసీసీ బ్యాంకు మాజీ డైరెక్టర్, అన్నవరపు వెంకటేశ్వర్లు, రాష్ట్రదళితసేన దర్శినియోజకవర్గ అధ్యక్షులు గర్నెపూడి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ బడుగుబలహీనవర్గాల నుండి పుట్టి అంటరానితనం కులవి వక్ష ఉన్న కాలంలో భారతదేశంలోనే మూడవ ప్రధానిగా కొనసాగిన మహా మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ లాల్ బహుదూర్ శాస్త్రి అని వారు కొనియాడారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణుల సేవా సంఘం నాయకులు ధరణికోట పిచ్చయ్య. దర్శి ప్రసాదు, వంగపార్టీ శ్రీను, రాష్ట్రదళితసేన దర్శి నియోజకవర్గప్రధాన కార్యదర్శి రాచపూడి మోషే, మాదిగ మహానాడుజిల్లాఅధ్యక్షుడు గట్టుపల్లి ప్రసాద్, ప్రకృతివైద్యనిపుణులు, వై వి రెడ్డి,మిట్ట రమేష్,గుంటూరు ఏసుదాస్, సంజు,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి

విశాలాంధ్ర-ఒంగోలు : జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలను జిల్లా వ్యాపితంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రయివేటు, విద్యాసంస్థలు, కార్యాలయాలలో, ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, దేశభక్తులు, విద్యార్థులు, ప్రజలు గాంధీ విగ్రహాలకు, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఒంగోలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు తురకపల్లి నాగలక్ష్మి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఒంగోలు నగర అధ్యక్షురాలు. నాగలక్ష్మి ఆధ్వర్యంలో ఒంగోలు గాంధీ రోడ్ లోని మహాత్మా గాంధీ విగ్రహనికి పూలదండలవే సి ఘనంగా నివాళులర్పించిన అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి పిలుపుమేరకు మహాత్మా బిజెపి ఫాసిస్టు వ్యతిరేక చర్యల నుండి, భారత రాజ్యాంగాన్ని భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడమని గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కే.వెంకటకృష్ణారెడ్డి, ఒంగోలు నగర ఉప అధ్యక్షుడు తాత శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి డి సతీష్ బాబు, కార్యదర్శి బి చక్రపాణి, 9వ డివిజన్ అధ్యక్షుడు షేక్ సంధాని, 7వ డివిజన్ అధ్యక్షుడు జి సుమన్, యువజన మహిళా నాయకులు ఎస్.కె గుల్జాన్, నస్మా, బొడ్డు సతీష్ సుదర్శన్ రవి ఎస్.కె రసూల్ మరియు సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని మహాత్మా గాంధీ గారికి ఘనంగా నివాళులర్పించారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో...

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఒంగోలులోని బాపూజీ మార్కెట్ ఎదుటి గల గాంధీ విగ్రహానికి ప్రజాసంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరిరంగారావు మాట్లాడుతూ ఆనాడు జాతీయోద్యమంలో అన్ని వర్గాలను కలుపుకొని అహింస మార్గంలో స్వాతంత్రం కోసం తన జీవితం మొత్తం ధారబోసిన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. ప్రజా స్వామిక హక్కులను కాపాడుకోవడమే మహాత్మా గాంధీకి నిజమైన నివాళి అన్నారు.

ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేయాలి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఉచిత ఇసుక విధానాన్ని అమలు పరచాలని భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఎస్కే పీరా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం యర్రగొండపాలెం తహాశీల్దార్ కార్యాలయం ముందు ఉచితంగా సరఫరా చేయాలని ధర్నా చేశారు. గత ప్రభుత్వములో ఇసుక కొరత వలన నిర్మాణ వ్యవస్థ నిలిచిపోయిన దన్నారు. పర్యవసానంగా మాకు పనులు లేక చాలా ఇబ్బందులకు గురి అవుతున్నామన్నారు. ఎన్నికల ముందు గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇసుక ఉచితంగా ఇస్తామన్నారు. నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులందరూ సంతోషించారు. కానీ ప్రస్తుత పరిస్థితులలో టన్నుకు సుమారుగా రూ.2 వేలు పడుతుందని అన్నారు. కాబట్టి ఇసుక సరఫరాను సులభతరం చేయాలని ఆయన కోరారు. మా వాహనము ఇచ్చిన వెంటనే అలసత్వం లేకుండా లోడింగ్ చేయాలన్నారు. 10 టైర్ల లారీకి 20 టన్నులు, 12 టైర్ల లారీకి 25 టన్నులు, 14 టైర్ల లారీకి 30 టన్నులు లోడింగ్ జరిగే వెసులుబాటు కల్పించాలన్నారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి బాణాల రామయ్య, సీపీఐ నాయకులు నక్కా తిరుపతయ్య, భవనిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు ఆవుల యోగయ్య, సెక్రటరీ అన్వర్

గాంధీజీ కలలుకన్న గ్రామస్వరాజ్యాన్ని సాధించాలి

విశాలాంధ్ర-మార్కాపురం : అహింసావాది స్వాతంత్ర్య సమరయోధులు, జాతిపితి మహాత్మాగాంధి జయంతి వేడుకలు బుధవారం పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గాంధీజి విగ్రహాలకు, చిత్రపటాలకు పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి గాంధీజి దేశానికి చేసిన సేవలను గుర్తుకు తెచ్చుకున్నారు. మునిసిపల్ కార్యాలయంలో గాంధీజి విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ అహింసా మార్గంలో దేశ ప్రజలను కదిలించి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నడిపి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహోన్నత నేత మహాత్మాగాంధీ అని ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ తపించి పనిచేయాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు తన నివాసంలో గాంధీజి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గాంధీజి రచనలు, పోరాట స్ఫూర్తి అహింసావాదం, నేటి అంతర్జాతీయ సమాజానికి అనుసరణీయమని అన్నారు. జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, మునిసిపల్ కార్యాలయంలో మునిసిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీకృష్ణ, ఏవన్‌గ్లోబల్ కళాశాలలో కళాశాల చైర్మన్ డాక్టర్ షంషీర్‌ఆలీబేగ్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్ శ్రీధర్, జార్జి ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ ఎ సురేష్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్ రాజబాబు, కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ అన్నా కృష్ణ చైతన్య, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వీహెచ్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల చైర్మన్ వెన్నా హనుమారెడ్డి, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్‌రెడ్డి, ఓంసాయి వికాస్ స్కూల్లో కరస్పాండెంట్ శ్రీనివాసులు, ప్రిన్సిపల్ వై చలమయ్యలు గాంధీజి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-వెలిగండ్ల : జాతిపిత మహాత్మా గాంధీ 152వ జయంతి వేడుకలు అక్టోబర్ రెండో తేదీ బుధవారం వెలిగండ్ల మండల పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, ఈవోపీఆర్డి తాతపూడి సుకుమార్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్రం సాధించారని గుర్తు చేశారు ప్రతి ఒక్కరు గాంధీని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందు తుందన్నారు, క్లాప్ మిత్రాలక్ ఘనంగా సన్మానం అనంతరం క్లాప్ మిత్రాలు చేసిన సేవలకు గుర్తుగా వారిని ఇంచార్జ్ ఎంపీడీవో షేక్ మహబూబ్ బాష, ఈవోపీఆర్డి తాతపూడి సుకుమార్, సీనియర్ అసిస్టెంట్ షేక్ ఖాదర్ బాషా ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు పంచాయతీ కార్యదర్శులు కంప్యూటర్ ఆపరేటర్ శేఖరు తదితర సిబ్బంది వీరిని శాలువాతో ఘనంగా సన్మానించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి రేణుక ఎల్లమ్మ దసరా మహోత్సవాలు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : దసరా మహోత్సవం సందర్భంగా ఈనెల మూడవ తేదీ నుండి 12వ తేదీ వరకు శరన్నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. మండలంలోని ముటుకుల గ్రామంలో నెలకొన్న రేణుక ఎల్లమ్మ దేవస్థానంలో వడ్డె రాజులు నిర్మించుకున్న రేణుక ఎల్లమ్మ దేవస్థానము నందు నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. మూడో తేదీ గురువారం బాల త్రిపుర సుందరీ దేవి గాను, నాలుగవ తేదీ శుక్రవారం గాయత్రి దేవి గాను,ఐదో తేదీ శనివారం అన్నపూర్ణాదేవి గాను,ఆరవ తేదీ ఆదివారం లలిత త్రిపుర సుందరి దేవి గాను,ఏడో తేదీ సోమవారం శ్రీ మహా చెడ్డి దేవి గాను, ఎనిమిదవ తేదీ మంగళవారం శ్రీ మహాలక్ష్మీదేవి గాను, 9వ తేదీ బుధవారం శ్రీ సరస్వతీ దేవి గాను, పదవ తేదీ గురువారము శ్రీ దుర్గా దేవి గాను, 11వ తేదీ శుక్రవారం శ్రీ మహిషాసుర మర్దిని గాను, 12వ తేదీ శనివారం శ్రీ రాజరాజేశ్వరిదేవిగాను ప్రతిరోజు అలంకరణ లతో పూజా కార్యక్రమం జరుగుతుందని అలయా కమిటీ నిర్వాహకులు తెలిపారు.ప్రతిరోజు సాయంత్రం 6 గంటలకు భక్తులతొ భజన కార్యక్రమం ఉంటుందని, అనంతరం వచ్చిన భక్తులకు అన్నదానము కార్యక్రమం ప్రతి రోజు జ రుగుతుంది అని తెలిపారు. ఈ ఉత్సవ కార్యక్రమానికి భక్తులు హాజరై ఈ శరన్నవరాత్రులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పురోహితులు ములకలపల్లి భరద్వాజ్ శర్మ ఆలయ కమిటీ పెద్దలు తెలిపారు.

పంచాయతీలు పరిపుష్టితో గ్రామాభివృద్ధి

విశాలాంధ్ర-పామూరు : పంచాయతీలు పరిపుష్టిగా ఉన్నప్పుడే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందిని టిడిపి రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి అన్నారు. బుధవారం మండలం లోని బొట్లగూడూరు గ్రామ సభను పంచాయతీ కార్యాలయం లో గ్రామ సభను నిర్వహించారు. 2024 25 లో గాంధీ జాతీయ ఉపాధిహామీ పనులను గుర్తించి ప్రతిపాదించడం జరిగింది. ఈ

సందర్భంగా ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ సంస్కరణల ద్వారా పంచాయతీలను పరిపుష్టిగా చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. చెప్పారు. ముందుగా ఆత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రగుల బాల పంచాయతీ సెక్రెటరీ కృష్ణమూర్తి, మండల ఏపీవో మాల్యాద్రి, వెలుగు సిసి, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు రాయవరపు శ్రీకాంత్ ,కోటపాటి రాజా కోటపాటి రాము ,అనపర్తి శశి మహేశ్వరరావు, అడుసుమల్లి నరసింహాలు, రావెళ్ల శ్రీనివాసులు, అడుసుమల్లి శ్రీనివాసులు, పోలినేని మల్లికార్జున, కమ్మ నరసింహం, కందిమల్ల చెంచు జగన్నాథం, పంచాయతీ వార్డు మెంబర్లు

గ్రామ అభివృద్ధికి తోడ్పడాలి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామసభలు గ్రామ అభివృద్ధికి దోహదపడేలా మౌలిక సదుపాయాల కల్పనకు అందరూ చేయూతనియ్యాలి గాంధీ గారు కలలు కన్న గ్రామ స్వరాజ్యం తోని గ్రామాల అభివృద్ధి చెందుతుందని అని మండల అభివృద్ధి అధికారి వసంత నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన పుల్లలచెరువు సచివాలయం-1లో సర్పంచ్ బడిపాటి ఓబులేసు అధ్యక్షతన అధికారులు గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ స్వచ్ఛత హా సేవ 2024బి 25 సంవత్సరమునకు సంబంధించి గ్రామాల్లో అవసరమైన పనులను మౌలిక సదుపాయాలను గుర్తించాలన్నారు ఆగస్టు నెలలో జరిగిన గ్రామసభకు 35 అర్జీలు ఈరోజు జరిగిన గ్రామసభకు 5 అర్జీలు అన్యాయని అధికారులు తెలిపారు, సైడ్ కాలువలు,రోడ్డు మరమ్మతులు, స్మశాన వాటిక అభివృద్ధి కొరకు నీటి ఇబ్బందులపై అర్జీలు అన్యాయని వాటిని పరిశీలించి పంచాయతీ తీర్మానాలతో అవసరమైన చోట పనులు మొదలు పెట్టే విధంగా చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు, కార్యక్రమంలో సర్పంచ్ ఓబులేసు, ఎంపీటీసీ రాధాకృష్ణ, పంచాయతీ కార్యదర్శి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యంతోనే దేశం అభివృద్ధి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలను బుధవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పుల్లలచెరువు మండల కేంద్రము గాంధీ బొమ్మ సెంటర్‌లో గోపూరు వెంకట గురునాథం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా పుల్లల చెరువు ఎస్సై సంపత్ కుమార్, ఎంపీడీఓ వసంత నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాంధీ అహింస మార్గంతోనే దేశానికి స్వాతంత్ర్యం సాధించామని, ప్రతిఒక్కరూ మహాత్ముడిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెందుతుందన్నారు. గ్రామ స్వరాజ్యం తోనే దేశం అభివృద్ధి చెందుతుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల కోటయ్య గాంధీ జయంతి అక్టోబర్ రెండో తేదీన తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్ ఆర్ జి ఎస్ గ్రామసభలు నిర్వహించి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. సర్పంచ్ ఓబులేసు, ఎంపీటీసీ మేడీకొండ రాధకృష్ణ, కొర్లకుంట జానకీ రఘు, గజ్జ్వల్లి భాస్కర్, కోలుకూరి కుమార్, తెలుగు యువత నాయకుడు మేడికొండ అనిల్,బడిపాటి ఆంజనేయులు, ఆర్మీ బుజ్జీ,గురునాథం,స్కూల్ ఛైర్మన్ కొలుకులూరి కృష్ణ, గోవర్ధన చారి, కొత్త వెంకటేశ్వర్లు, ఆకుల వెంకటేశ్వర్లు ఆర్యవైశ్య అధ్యక్షులు గ్రంధి శిల గోపికృష్ణ, ఆర్యవైశ్య నాయకులు కిష్టయ్య, మాజీ ఎంపీటీ ఇదమ్మ పాల్గొన్నారు.

నుకసాని బాలాజీని కలిసిన మైనార్టీ నాయకులు

విశాలాంధ్ర-పామూరు : ఒంగోలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నూకసాని బాలాజీ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన సందర్భంగా పామూరు పట్టణ టిడిపి నాయకులు బుధవారం ఒంగోలు లో మర్యాదపూర్వకంగా కలసి శాలవ సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో రుసుం ఖాజా రఫీ, మాచర్ల రహిమాన్, మోబిన మౌలాలి, పత్తు మస్తాన్, వై.అస్లిమ్, యస్.కె నాయబ్ రసూల్ తదితరులు పాల్గొన్నారు.

34 అక్రమ మద్యం బాటిళ్లు పట్టివేత

విశాలాంధ్ర-పామూరు : అక్రమముగా మద్యం కలిగిన వ్యక్తిని పట్టుకొని 34 బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ టి కిషోర్ బాబు తెలిపారు. మండల సరిహద్దు ప్రాంతమైన తిరుగలదిన్నె గ్రామం వద్ద ఉన్న ఫ్రెండ్స్ దాబాలో అక్రమంగా మద్యం ఉంచినట్లు వచ్చిన సమాచారంతో మంగళవారం రాత్రి దాడులు నిర్వహించారు. దాడుల్లో అంకాలమ్మ వీధికి చెందిన తాతిరెడ్డి రమణారెడ్డి 34 మద్యం బాటిల్స్ కలిగి ఉండగా అతనిని అరెస్టు చేసి మద్యం ను స్వాధీనం చేసుకున్నామని ఎస్ ఐ కిషోర్ బాబు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

గాంధీజీకి నివాళులర్పించిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-పామూరు : జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ను బుధవారం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని నెల్లూరు రోడ్డులో గల గాంధీ హాస్పిటల్ వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పూలమాలతో ఘన నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర సాధన కోసం గాంధీజీ చేసిన ఉద్యమాలను, త్యాగాలను మేతల కొనియాడారు. కార్యక్రమంలో మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, టిడిపి ఒంగోలు పార్లమెంటు కార్యదర్శి సయ్యద్ అబీర్ బాబు, మాజీ జెడ్పిటిసి మూరబోయిన హుస్సేన్ రావు యాదవ్, గుంటుపల్లి శ్రీను, షేక్ కాజా రహమతుల్లా, మద్ద రమణయ్య, బిల్డర్ వెంకటేశ్వర్లు, బిజెపి నాయకులు కొలిశెట్టి వెంకట రమణయ్య, శేషం మోషే తదితరులు పాల్గొన్నారు.

మహనీయులకు ఘన నివాళి

విశాలాంధ్ర-పామూరు : స్వాతంత్ర సమరయోధులు జాతిపిత మహాత్మా గాంధీ, నిష్కలంక నిజాయితీపరుడైన భారతదేశం రెండవ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జయంతి ఉత్సవాల సందర్భంగా బుధవారం మానవత సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సిఎస్ పురం రోడ్డులో గల విగ్రహాలకు పూలమాలతో ఘన నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం త్యాగాలు, వారి చేసిన ఉద్యమాలను కొనియాడారు. ప్లాస్టిక్ ను వాడరాదని పర్యావరణాన్ని కాపాడాలని కోరుతూ 500

శ్రీ కరుణ వృద్ధాశ్రమానికి సరుకులు వితరణ

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని పడమట బీరయ్య పాలెంలో ఉన్న శ్రీ కరుణ రుద్రాశ్రమానికి దర్శి స్నేహ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం నెలకు సరిపడు బియ్యము సరుకులు ఆశ్రమ నిర్వాహకుడు కాశయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు కాశయ్య వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి జోనల్ అధ్యక్షులు జె బి రామారావు స్థానిక లయన్స్ క్లబ్ అధ్యక్షులు వివి రమణరావు తదితరులు పాల్గొన్నారు.

మహాత్ముడిని ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక ప్రధాన కూడలిలో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ బొమ్మకు కురిచేడు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు ముందుగా గాంధీజీ బొమ్మకు పాలాభిషేకం చేసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. లైన్స్ క్లబ్ అధ్యక్షులు వివి రమణ రావు మాట్లాడుతూ అహింస మార్గముతోనే దేశానికి స్వాతంత్రం సాధించామని ప్రతి ఒక్కరూ మహాత్ముని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగినప్పుడే దేశం సర్వోన్నతి చెబుతుందని గ్రామ స్వరాజ్యం రావాలంటే ఆయన అడుగుజాడల్లో నడిచినప్పుడు ఆయన ఆశయ సాధనలో నడిచినప్పుడు వస్తుందని ఆయన అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు వల్లెం శ్రీనివాసరావు 30 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జోనల్ అధ్యక్షులు జేబీ రామారావు పెండ్యాల ప్రసాదు పోలేపల్లి అనంత లక్ష్మీనారాయణ గ్రంథిశిల నాగరాజు కొత్త వెంకట అయ్యప్ప శెట్టి రావూరి కృష్ణారావు కోళ్ల వెంకట పురుషోత్తం రావు రామేశ్వరరావు గుడిపాటి శ్రీనివాసరావు కొలిశెట్టి కాశీ విశ్వనాధరావు పాల్గొన్నారు.

మహాత్ములకు ఘన నివాళులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : పోలీస్ స్టేషన్లో మహాత్మా గాంధీ జయంతి, మరియు లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను స్టేషన్ సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై బి. శ్రీకాంత్ మహాత్మ గాంధీ మరియు లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్సైతో పాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపయోగపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామంలో ఎంపిక చేసిన ఉపాధి హామీ పథకం పనులు ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలని ఎంపీడీవో ఆర్ జనార్ధన్ అన్నారు. మండలంలోని ఉమామహేశ్వర గ్రామంలో బుధవారం ఉపాధి పనుల ఎంపికకు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. కూలీలకు పనులు కల్పించేందుకు అనువైన పనులు గుర్తించి వంద రోజులు పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ఎంపిక చేసిన పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో కే నాగరాజు, వేముల జానకి రామయ్య. వేముల శ్రీనివాసరావు. దాసరి మార్కు రామాంజి. తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఉపయోగపడే పనులను గుర్తించండి

విశాలాంధ్ర-తాళ్లూరు : రైతులకు ఉపయోగపడే పనులను మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గుర్తించాలని ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు కోరారు. తాళ్లూరులో బుధవారం ఎంఎస్‌ఆర్‌ఆజీఎస్ ప్రాంగణంలో గ్రామ సభను నిర్వహించారు. జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి మాట్లాడుతూ సాగర్ కాలులలో నీరు వస్తున్నందున బాగా పిచ్చి చెట్లు పెరిగిన కాలువలను గుర్తించి పూడిక తీత, జంగిల్ క్లియరెన్స్ చేసే విధంగా పనులను గుర్తించాలని కోరారు. ఎంపీడీఓ సానికొమ్ము సత్యం మాట్లాడుతూ పారదర్శకంగా పనులు గుర్తించాలని చెప్పారు. ఏపీఓ మురళి మాట్లాడుతూ మండలంలో 78 పనులు మంజూరు అయినట్లు ఆయా గ్రామాలలో గుర్తింపునకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులకు ఉద్యాన వన మొక్కలు నాటుకునేందుకు, ప్రభుత్వ పాఠశాలలో మొక్కల పెంపకానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. సర్పంచి చార్లెస్ సర్జన్, గ్రామకార్యదర్శి నూర్ అహ్మద్, ఈసీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన ప్రాయశ్చిత దీక్షలు

విశాలాంధ్ర-పామూరు : జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రయశ్చిత దీక్షకు సంఘీభావంగా రెండవ రోజు జనసేన మండల అధ్యక్షులు దర్శి ఏడుకొండల ఆధ్వర్యంలో శ్రీ మదన వేణుగోపాల స్వామి దేవాలయంలో ఎన్‌డిఏ కూటమి నాయకులు దీక్షలో పాల్గొని విజయవంతం చేశారు. పీసీపల్లి మండల అధ్యక్షులు బండారు రాజు, బిజెపి నాయకులు కొండిశెట్టి వెంకట రమణయ్య, సీనియర్ నాయకులు మేడిది వెంకటేశ్వర్లు, (ఇంజనీర్) పగడాల మల్లిఖార్జున, వాసు,

మదర్ థెరెస్సా జాతీయ సేవారత్న అవార్డు అందుకున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్

విశాలాంధ్ర-గిద్దలూరు : స్వచ్ఛందంగా సేవ చేస్తున్నటువంటి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులకు మదర్ థెరెస్సా జాతీయ సేవా రత్న అవార్డ్ అందుకున్నారు. నారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నో సేవా కార్యక్రమాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చేస్తున్న అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించడం సామాన్య బిడ్డలకు విద్య కు అవసరమైన మెటీరియల్ అందించడం ప్రకృతి వ్యవసాయం సంబంధించిన కార్యక్రమాలకు ముందు ఉండడం నిరాశ్రయులకు ఆశ్రమాలలో చేర్పించడం మొక్కలు నాటే కార్యక్రమానికి ముందుండడంతో గుంటూరులోని బ్రాడీపేట సిపిఎం ఆఫీస్ నందు గుంటూరుకు చెందిన అమ్మవాడి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ అల్లడి శ్రీనివాసులు ఆయుర్వేద వైద్యులు మదర్ థెరెస్సా జాతీయ సేవా రత్న అవార్డ్ వేదమంత్రోచ్చారణలతో పూల వర్షం కురిపిస్తూ అవార్డ్ అందించారు. అవార్డ్ అందించినందుకు వారికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యులు డాక్టర్ అల్లడి శ్రీనివాసులు ప్రముఖ కవి రంగిశెట్టి, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ ఎస్సీఎల్ పి ప్రాజెక్ట్ డైరెక్టర్ విఠల్ కుమార్, గుంటూరు జిల్లా ప్రెస్ క్లబ్ చైర్మన్ వి మార్క్ అల్లడి పద్మావతి వారి కుటుంబం, ఆపద్బాంధవ సేవా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మధుసూదన్ రావు, చిన్ని సేవా సంస్థ వ్యవస్థాపకులు మాగులూరి శ్రీకాంత్, దీనమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గరికపాటి శంకర్రావు, రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు, పాల్గొన్న ప్రతి ఒక్కరికి అమ్మవాడి ట్రస్టు ద్వారా భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు ఎంతోమంది మహిళా మణులు తదితరులు పాల్గొన్నారు

యువత గాంధీజీ అడుగుజాడల్లో నడవాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : దేశ యువత గాంధీజీ అడుగు జాడల్లో నడచినప్పుడే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని ఎస్ ఐ వై నాగరాజు అన్నారు. ముండ్లమూరు పోలీస్ స్టేషన్లో బుధవారం గాంధీజీ 155 వ జయంతి, భారతదేశ మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి 120 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఎస్సై వై నాగరాజు మాట్లాడుతూ అహింసా పరమత సహనం సిద్ధాంతాన్నిపాటిస్తూ సత్యాన్ని ఆచరిస్తూ జీవితాన్ని గడపాలని అన్నారు. ప్రపంచ చరిత్రలో గొప్ప వ్యక్తిగా జాతిపితగా నిలిచారని ఉప్పు సత్యాగ్రహా సహాయ నిరాకరణ వంటి ఉద్యమంలో యావత్ దేశ ప్రజలలో స్వరాజ్య స్ఫూర్తిని నింపారన్నారు. అహింసే ఆయుధంగా బ్రిటిష్ పాలకులను తరిమికొట్టి మన దేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సిహెచ్ వెంకటేశ్వర్లు, సిబ్బంది ఏసుకాలే, ఏసుబాబు, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

యువత గాంధీని ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-తర్లుపాడు : మండల కేంద్రమైన తర్లపాడు లోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, ఎంపీడీవో కార్యాలయంలో, సచివాలయంలో మరియు మండలంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు రంగాల్లో జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. నెహ్రూ యూత్, వనితా క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థి విద్యార్థులకు, రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు మహాత్మా గాంధీ గురించి ఆయన దేశానికి చేసిన సేవలు గురించి, ఆయన నిజ జీవితాన్ని వివరించారు. ఏమిటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని దేశానికి పునాదులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.సుధాకర్, పాఠశాల సిబ్బంది,నెహ్రూ యూత్ మండల అధ్యక్షులు, బి పుల్లయ్య, వనిత క్లబ్ అధ్యక్షుడు కొప్పరపు రత్తమ్మ పి కృష్ణవేణి, జి లక్ష్మీదేవి, సి హెచ్ ఓ జె వి ప్రసాద్ రావు, మెడికల్ ఫార్మసిస్ట్ రవికిరణ్, పీహెచ్సీ సిబ్బంది, గ్రామ సర్పంచ్ పి వరాలు పాల్గొన్నారు.

చెకుముకి టాలెంట్ టెస్ట్ విజయవంతం

విశాలాంధ్ర-రాచర్ల : మండల కేంద్రంలోని జన్మభూమి భవన్ నందు మండల స్థాయి చెకుముకి సైన్స్ టా లెంటెస్ట్ నిర్వహించడమైనది.ఈ కార్యక్రమం సందర్భంగా జరిగిన సభకు మండల జెవివి అధ్యక్షుడు శ్రీనివాసులు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా రాచర్ల మండల విద్యాశాఖ అధికారులు శివ కోటేశ్వరరావు మరియు గిరిధర్ శర్మ పాల్గొన్నారు. జెవివి ప్రధాన కార్యదర్శి సుధీర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సైన్స్ మానవ రోజువారీ జీవితంలో ఒక భాగం అన్నారు. విద్యార్థులు అందరూ సైంటిస్టులుగా మారి కొత్త అధ్యాయాలు రచించి మానవజాతి అత్యున్నత స్థాయిలో వుండేలా చేయాలన్నారు. తదుపరి విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి బహుమతి మోడల్ స్కూల్ మరియు ప్రవేట్ పాఠశాలల్లో మొదటి బహుమతి స్పందన హై స్కూల్ విద్యార్థులు గెలుచుకున్నారు. మండలంలో ప్రథమ బహుమతి సాధించిన వారు జిల్లా స్థాయిలో ఈనెల 27 పాల్గొంటారు.

దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయుడు

విశాలాంధ్ర-బేస్తవారిపేట : జాతిపిత మహాత్మా గాంధీ 155 వ జయంతి సందర్భంగా స్థానిక తహాశీల్దార్ కార్యాలయంలో తహాశీల్దార్ ఎ. జితేంద్ర కుమార్ గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జాతిపిత మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని సూచించారు. అహింసనే ఆయుధంగా చేసుకుని బ్రిటిష్ వారిని ఎదిరించి, శాంతియుతంగా పోరాడి, దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించి చరిత్రలోనే మహోన్నత వ్యక్తిగా, జాతిపితగా నిలిచారని కొనియాడారు.

ఆక్రమణలు తొలగించాలి

విశాలాంధ్ర-బేస్తవారిపేట : బేస్తవారిపేట గ్రామంలోని అనంతపురం - అమరావతి హైవే రోడ్డుకు ఇరువైపుల ఉన్న ఆక్రమ ణలను తహాశీల్దార్ ఎ. జితేంద్రకుమార్, ఎస్సై రవీంద్రా రెడ్డిలు బుధవారం పరిశీలించారు. వారు మాట్లాడుతూ వ్యాపారస్తులు, కూరగాయలు, పండ్లు అమ్మేవారు స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ ఎ. జితేంద్ర కుమార్, ఎస్సై రవీంద్రారెడ్డిపాల్గొన్నారు.

మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రికి ఘన నివాళులు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండలంలోని నల్లమడుగుల గ్రామంలో జాతిపిత మహాత్మాగాంధీ అదేవిధంగా మాజీప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలలో బుధవారం స్థానిక ఎస్ఐ ఆర్ సుమన్ మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య), నాయకులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో స్థానిక ఎస్సై ఆర్ సుమన్ మొక్కలు నాటడం జరిగినది. ఈసందర్భంగా జరిగిన గ్రామసభలో గ్రామంలో ఉపాధిహామీ పథకం పనులు, జాబ్ కార్డుల గురించి ఇతర సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగినది. కార్యక్రమంలో బొమ్మనబోయిన వెంగయ్య, యస్ఐ ఆర్ సుమన్, మండల టిడిపి నాయకులు యన్.సి. మాలకొండయ్య, బత్తుల వెంకటాద్రి, కె.వెంకటకొండయ్య, నల్లమడుగుల గ్రామ సర్పంచ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మహాత్ముల ఆశయాలను తెలుసుకోవాలి

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలో అన్ని పంచాయితీలలో గాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, ఇన్చార్జి ఎంపీడీఓ సానికొమ్మ సత్యం, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబుల రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి కాలేషా వలి, నాయకులు ఇడమకంటి శ్రీనివాస రెడ్డి, నవులూరి విద్యాసాగర్, కె రామయ్య, ఏపీవో మురళి, కార్యాలయ సిబ్బంది గాంధీజీ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. బెల్లంకొండ వారి పాలెంలో సర్పంచి పీఎస్ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీ జీఎస్ ప్రభాకర్ రెడ్డిలు మహాత్మునికి నివాళులు అర్పించారు. గ్రీన్ అంబాసిడార్లకు దుస్తులు పంపిణీ చేసారు. మల్కాపురంలో సర్పంచి వలి మహాత్ముని విగ్రహానికి పూల మాలలు వేసి నివాలులు ఆర్పించారు. బొద్దికూరపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పీఎంసీ చైర్మన్ వైవీ రామిరెడ్డి, సర్పంచి శ్యామ్సన్, వైస్ సర్పంచి ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ బాల కోటయ్య, విశ్రాంత హెచ్‌ఎం అంజి రెడ్డి, ఇతర ఉద్యోగుల పాల్గొని ఘన నివాళులు అర్పించారు. తాళ్లూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మల్లిఖార్జున రావు గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.